www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -188 ఆదివారం 25 అక్టోబర్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## అల్లూరి జిల్లాలో పేలుడు ప్రమాదం..

**రోడ్డు పనుల కోసం కొండను పేల్చుతుండగా ఘటన**

**ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి**

**మృతుల్లో టీచర్, డ్రైవర్, ముగ్గురు కూలీలు**

**అనంతగిరి అక్టోబర్ 24: (ప్రజావినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు నిర్మాణ పనుల కోసం కొండను పేల్చే క్రమంలో జరిగిన పేలుడులో ఐదుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. అనంతగిరి మండలం పినకోట సమీపంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మిగతాది 2లో...

# రక్షణ రంగాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలి

**"రక్షా ఎక్స్‌పో - కర్టెన్ రైజర్" కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**

**దేశ రక్షణ ఉత్పత్తుల తయారీలో తెలంగాణ కీలక పాత్ర పోషించాలి**

**పెట్టుబడులను రెట్టింపు చేయండి.. పరిశ్రమలకు పూర్తి సహకారం అందిస్తాం**

**త్వరలో ఏరోస్పేస్, రక్షణ రంగ పాలసీ 2.0**



**హైదరాబాద్, అక్టోబర్ 24:(ప్రజావినికిడి):** రక్షణ రంగంలో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపాలన్నదే తమ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ రక్షణ పరిశ్రమకు తెలంగాణను ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రక్షణ ఉత్పత్తుల తయారీలో స్వయం సమృద్ధి సాధించడంతోపాటు, దిగుమతులపై ఆధారపడే స్థాయి నుంచి ఆయుధాలు,మిగతాది 2లో...



## కేంద్ర నిధులపై తెలంగాణ ఫోకస్

**: అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు**

**కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష**

**నిధుల రికవరీ, వినియోగం వేగవంతం చేయాలని ఆదేశం**

**కేంద్ర అధికారులతో సమన్వయం పెంచుకోవాలని సూచన**

**అవసరమైతే కేంద్ర కార్యదర్శులతో తానే చర్చిస్తానని వెల్లడి**

**హైదరాబాద్ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం**

**హైదరాబాద్, అక్టోబర్ 24: (ప్రజావినికిడి):** కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) మిగతాది 2లో...




## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

**న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ**

**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



4లో.

### సెమీకండక్టర్ హబ్‌కు

## కేంద్రం మద్దతు

**ఢిల్లీలో అమిత్ షా, అశ్విని వైష్ణవ్‌లతో చంద్రబాబు భేటీ..**

**రైల్వే, ఐటీ రంగాల్లో కీలక హామీలు**

**ఢిల్లీ అక్టోబర్ 24:(ప్రజావినికిడి):** ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులతో జరిపిన సమావేశాలు ఫలప్రదంగా ముగిశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో రైల్వే, ఐటీ రంగాల అభివృద్ధికి సంబంధించి కేంద్ర రైల్వే, ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో జరిపిన భేటీలో పలు కీలక హామీలు, ఆమోదాలు లభించాయి. రాష్ట్ర భవిష్యత్‌కు అత్యంత కీలకమైన సెమీకండక్టర్ డిజైన్, ఏఐ రంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలిపేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని కేంద్ర మంత్రి భరోసా ఇచ్చారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై ఆయనతో మిగతాది 2లో...



# షర్మిలకు జగన్ లేఖ..

**మేనకోడలి పెళ్లికి బెంగళూరు ఇల్లు వద్దని స్పష్టీకరణ**

**కుమార్తె పెళ్లి తన బెంగళూరు నివాసంలో వద్దని లేఖలో జగన్ స్పష్టీకరణ**

**తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయని వివరణ**

**ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ లోటస్ పాండ్‌ను పరిశీలించాలని సూచన**

**అమరావతి అక్టోబర్ 24:(ప్రజావినికిడి):** వైసీపీ అధినేత జగన్ తన సోదరి షర్మిలకు రాసిన ఓ లేఖను ఆ పార్టీ తాజాగా విడుదల చేసింది. షర్మిల కుమార్తె అంజలి వివాహానికి సంబంధించి అక్టోబర్ 9న రాసిన ఈ లేఖలో, పెళ్లి వేదిక విషయంలో మిగతాది 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 'అదే హింస.. అవే అబద్ధాలు'

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అధికారంలోకి వచ్చిన రోజు నుంచే పనిలో నిమగ్నమయ్యామని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు అంశాలపై ప్రధానంగా దృష్టి సారించిందని ముఖ్యమంత్రి వివరించారు. గత పాలనలో దెబ్బతిన్న 'బ్రాండ్ ఏపీ'ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్‌తోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని గుర్తుచేశారు. పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇవ్వడం ద్వారానే ఉపాధి కల్పన సాధ్యమవుతుందని, కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, అవి ఉత్పత్తి దశకు వెళ్లేంత వరకూ ఫాలో అప్ చేసే పటిష్టమైన విధానాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీకి మళ్లీ పెట్టుబడులు వస్తున్న విషయాన్ని పొరుగు రాష్ట్రాలతో పాటు యావత్ దేశం గుర్తిస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు.

# అల్లూరి జిల్లాలో పేలుడు ప్రమాదం..

(మొదటి పేజి తరువాయి)

ఇందులో భాగంగా కొండను తొలగించేందుకు కార్మికులు జిలెటిన్ స్టిక్స్‌ను ఉపయోగించి పేలుడుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో అటుగా వస్తున్న ఓ టిప్పర్ లారీ పేలుడు ధాటికి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఒక టీచర్, టిప్పర్ డ్రైవర్‌తో పాటు ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతులను టీచర్ సునీత (వైజాగ్), మణి (దేవరాపల్లి), నారాయణ రావు (చీడకాడ), పవన్ కుమార్ (కడప)గా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది.

గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# షర్మిలకు జగన్ లేఖ..

(మొదటి పేజి తరువాయి)

జగన్ తన అభ్యంతరాలను, కారణాలను స్పష్టంగా వివరించారు.

మేనకోడలు అంజలి వివాహం జరగనుండటం పట్ల జగన్ తొలుత సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ వేడుకను బెంగళూరులోని తన నివాసంలో నిర్వహించాలని షర్మిల కుటుంబం భావిస్తున్నట్లు తెలిసిందని, కానీ అక్కడ ఈ కార్యక్రమం నిర్వహిస్తే తీవ్రమైన భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని ఆయన హెచ్చరించారు. భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన అంశాలను విస్మరించవద్దని షర్మిలను కోరారు. బెంగళూరులోని ఇల్లు తన కుటుంబ నివాసమని, అక్కడ తాము సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని జగన్ నొక్కిచెప్పారు. తన సొంత పిల్లల వివాహం విషయంలో కూడా భద్రత దృష్ట్యా తాను ఇలాంటి నిర్ణయమే తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ విషయంలో తన ఇబ్బందులను ఇప్పటికే కొందరి ద్వారా తెలియజేసినా, తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకపోవడం బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన పరిస్థితిని అర్థం చేసుకొని, దయచేసి మరో వేదికను ఎంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైతే హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లోనైనా వివాహం జరుపుకోవచ్చని సూచించారు. అంజలి వివాహ ఏర్పాట్లకు సంబంధించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో, జగన్ వైఖరిని స్పష్టం చేసేందుకే వైసీపీ ఈ లేఖను విడుదల చేసినట్లు తెలుస్తోంది.

# కేంద్ర నిధులపై తెలంగాణ ఫోకస్

(మొదటి పేజి తరువాయి)

సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును, నిధుల వినియోగాన్ని సీఎస్ సమీక్షించారు. లభ్యతలో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వాడుకోవడంపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిధుల విడుదలకు అవసరమైన పరిపాలనాపరమైన ప్రక్రియలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శులతో నిరంతరం సమన్వయం సాధించడం ద్వారా నిధుల విడుదలలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించుకోవాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో తానే స్వయంగా చర్చిస్తానని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ట ప్రయోజనాలను పొందడమే లక్ష్యంగా ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు మహేశ్ దత్ ఎక్కా, దాన కిశోర్, రాహుల్ బొజ్జా, సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పరిషత్ పోరుకు పోటెత్తిన నామినేషన్లు..

## నువ్వా నేనా అంటున్న టీడీపీ, వైసీపీ

**అమరావతి అక్టోబర్ 24(ప్రజావినికిడి):**

ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. పరిషత్ పోరులో పోటీ చేసేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి భారీ ఎత్తున స్పందన లభించింది. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ఉన్న 659 జెడ్పీటీసీ స్థానాలకు మొత్తం 5,724 నామినేషన్లు, 9,829 ఎంపీటీసీ స్థానాలకు ఏకంగా 51,902 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల చివరి రోజున అత్యధికంగా జెడ్పీటీసీలకు 3,315, ఎంపీటీసీలకు 25,016 నామినేషన్లు రావడం ఎన్నికల వేడిని సూచిస్తోంది.

నామినేషన్ల దాఖలులో అధికార, ప్రతిపక్ష పార్టీలు నువ్వా నేనా అన్నట్లు పోటీపడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ తరపున అత్యధికంగా 22,013 నామినేషన్లు దాఖలు కాగా, వైసీపీ నుంచి 20,556 మంది నామినేషన్లు వేశారు. ఇక జనసేన పార్టీ తరపున 4,609 మంది, బీజేపీ నుంచి 1,150 మంది తమ అభ్యర్థిత్వాలను నమోదు చేసుకున్నారు.

అదేవిధంగా, జెడ్పీటీసీ స్థానాలకు కూడా ప్రధాన పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంది. టీడీపీ తరపున 2,078 నామినేషన్లు దాఖలు కాగా, వైఎస్ఆర్సీపీ నుంచి 1,815 మంది బరిలో నిలిచారు. కూటమిలోని జనసేన పార్టీ నుంచి 679 మంది, బీజేపీ తరపున 255 మంది నామినేషన్లు వేశారు.

ఇంత భారీ సంఖ్యలో ప్రజాస్వామ్యబద్ధంగా నామినేషన్లు దాఖలైనప్పటికీ, కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అధికార పార్టీ నేతలు మండిపడుతున్నారు. జగన్ తీరును 'హిట్ అండ్ రన్' థియరీగా వారు అభివర్ణిస్తున్నారు.

కేవలం ప్రెస్ మీట్లు పెట్టడానికే బెంగళూరు నుంచి అమరావతికి వస్తున్నారని, నిరాధార ఆరోపణలు చేసి తిరిగి వెళ్లిపోతున్నారని కూటమి పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. క్షేత్రస్థాయి వాస్తవాలను గమనించకుండా జగన్ వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. మొత్తం మీద నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో పరిషత్ ఎన్నికల రాజకీయం మరింత వేడెక్కింది.

# కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా..

## మహారాష్ట్రకు సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 24 (ప్రజావినికిడి):**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీపై చర్చించేందుకు సోమవారం (అక్టోబర్ 26) జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) 21వ సమావేశం వాయిదా పడింది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఈ భేటీని మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు బోర్డు ప్రకటించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ముంబై పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కాలేరని తెలంగాణ ఇంజనీర్-ఇన్-చీఫ్ కేఆర్ఎంబీకి లేఖ ద్వారా తెలియజేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన కీలక చర్చల నిమిత్తం ముఖ్యమంత్రి మహారాష్ట్రకు వెళుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ కారణం చేత సమావేశాన్ని వాయిదా వేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న కేఆర్ఎంబీ, సమావేశాన్ని మంగళవారానికి రీషెడ్యూల్ చేసింది. ఈ మార్పునకు సంబంధించిన సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు అధికారికంగా తెలియజేసింది. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలు, నీటి పంపిణీకి

# అతి తీవ్ర తుపాను..

(మొదటి పేజి తరువాయి)

మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, యానాం తీర ప్రాంతాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ చేసింది.

న్యూఢిల్లీలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం శనివారం విడుదల చేసిన ప్రత్యేక బులెటిన్ ప్రకారం.. ఆగ్నేయ, తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఇది ప్రస్తుతం విశాఖపట్నానికి ఆగ్నేయంగా 820 కిలోమీటర్లు, కాకినాడకు 910 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ వాయుగుండం తొలుత దక్షిణ దిశగా కదిలి, అక్టోబర్ 25న తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. ఆ తర్వాత దిశ మార్చుకుని పశ్చిమ-వాయవ్య దిక్కుగా ప్రయాణించి మరింత శక్తిని పుంజుకోనుంది.

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వ్యవస్థ అక్టోబర్ 26 నాటికి తుపానుగా, 27 నాటికి తీవ్ర తుపానుగా, 28వ తేదీ ఉదయం నాటికి అతి తీవ్ర తుపానుగా మారుతుంది. అక్టోబర్ 28వ తేదీన ఉదయం 11:30 గంటల ప్రాంతంలో బాపట్ల-విశాఖపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో గాలి వేగం గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

తుపాను ఏర్పడటానికి, అది బలపడటానికి సముద్రంలో పరిస్థితులు అత్యంత అనుకూలంగా ఉన్నాయని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 29-30 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండటం, మాడెన్-జూలియన్ ఆసిలేషన్ (ఎంజేఓ) వంటి వాతావరణ అంశాలు ఈ తుపాను తీవ్రతను పెంచేందుకు దోహదం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వాతావరణ నమూనాలు (మోడల్స్) కూడా ఈ తుపాను ఏపీ తీరం వైపే వస్తుందని, అతి తీవ్రంగా మారుతుందని ఏకాభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. కొన్ని నమూనాలు ఒడిశా లేదా తమిళనాడు వైపు సూచించినప్పటికీ, అందుకు అవకాశాలు తక్కువ అని భావిస్తున్నారు.

ప్రస్తుత అంచనాల కచ్చితత్వంపై వాతావరణ శాఖ స్పందించింది. తుపాను మార్గం, తీవ్రతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, సమాచారాన్ని అందిస్తామని తెలిపింది. తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు, సముద్రపు అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు

# సెమీకండక్టర్ హబ్‌కు కేంద్రం మద్దతు

(మొదటి పేజి తరువాయి)

చర్చించారు. అనంతరం కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై రాష్ట్ర ప్రగతికి సంబంధించిన కీలక ప్రతిపాదనలను ఆయన ముందుంచారు. ఈ భేటీలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. ఒకటి, ఆంధ్రప్రదేశ్‌ను సెమీకండక్టర్ డిజైన్, తయారీ రంగంలో దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దడం.



రెండోది, రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం. ఈ రెండు అంశాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ హామీ ఇచ్చారు. సెమీకండక్టర్ రంగంలో పరిశోధన, అభివృద్ధి (=&ణ), నైపుణ్య శిక్షణ, సామర్థ్యాల పెంపునకు ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ ద్వారా అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు. అలాగే, కృత్రిమ మేధ (ూ×) అభివృద్ధి, ఏఐ మౌలిక సదుపాయాల కల్పనలోనూ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని తెలిపారు. రైల్వే రంగంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న సవాళ్లను, అవసరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రికి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరమైన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లకు (ఖూ=) ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, పలు కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యంగా, రాష్ట్రంలోని 9 పోర్టుల నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు సరుకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అవసరమైన రైల్వే కనెక్టివిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు అంగీకారం తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పోర్టుల ద్వారా ఎగుమతులు, దిగుమతులు పెరిగి పారిశ్రామికాభివృద్ధికి ఊతం లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు భారీ ప్రాజెక్టుల ప్రతిపాదనలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడ బైపాస్ లైన్ నిర్మాణానికి రూ.3,197 కోట్లు, కొవ్వూరుభద్రాచలం రైల్వే ప్రాజెక్టుకు రూ.2,860 కోట్లు, ఒంగోలుదొనకొండ రైల్వే ప్రాజెక్టుకు రూ.1,800 కోట్లు, అనకాపల్లికొత్తవలస బైపాస్ ప్రాజెక్టుకు రూ.2,190 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. విజయవాడ బైపాస్‌లో భాగంగా కృష్ణా నదిపై రెండు కొత్త వంతెనల నిర్మాణం ఆవశ్యకతను నొక్కిచెప్పారు. అమరావతివిశాఖపట్నం మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ ఏర్పాటు చేయాలని, అలాగే విజయవాడఇటార్సీ, ఖరగ్‌పూర్‌విజయవాడ రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచేలా నాలుగు లైన్ల నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని సూచించారు. అమరావతి, విశాఖపట్నంలో భారీ కోచింగ్ టెర్మినల్ల ఏర్పాటుకు, రైల్వే పీఎస్‌యూ కార్యాలయాలను అమరావతిలో నెలకొల్పే అంశంపైనా ఈ సమావేశంలో చర్చ జరిగింది. విశాఖ వాసులకు శు భవార్త.. కొత్త రైళ్లకు పచ్చజెండాప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే దిశగా ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తక్షణమే స్పందించారు. విశాఖపట్నం నుంచి తిరుపతి మీదుగా బెంగళూరుకు స్లీపర్ సౌకర్యంతో కూడిన వందే భారత్ రైలును నడిపేందుకు ఆయన అంగీకారం తెలిపారు. దీనితో పాటు, విశాఖపట్నంతిరుపతి మధ్య పగటిపూట సీటింగ్ సౌకర్యంతో మరో ప్రత్యేక రైలును ప్రవేశపెట్టేందుకు కూడా సమ్మతించారు. కొత్తగా నిర్మించిన కనిగిరివిజయవాడ రైల్వే మార్గంలో ప్రయాణికుల రైలు సేవలను వెంటనే ప్రారంభించాలని సీఎం కోరారు. ముఖ్యమంత్రి వెంట ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు. మొత్తం మీద, ఈ పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త ఊపునిచ్చేలా సాగిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు. ఈ రాత్రి ఢిల్లీలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి విజయ్ బిష్ణోయ్ ఇంట జరిగే పెళ్లి వేడుకలో చంద్రబాబు పాల్గొననున్నారు. చంద్రబాబు శనివారం రాత్రి ఢిల్లీలోనే బస చేసి, ఆదివారం ఉదయం విజయవాడకు తిరిగి రానున్నారు.

# రక్షణ రంగాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలి

(మొదటి పేజి తరువాయి)

రక్షణ సాంకేతికతను ఎగుమతి చేసే స్థాయికి భారత్ ఎదగాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో శనివారం నిర్వహించిన రక్ష ఎక్స్‌పో-2026 ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. దేశీయ, అంతర్జాతీయ రక్షణ రంగ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులను పెంచాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పెట్టుబడిదారులు తమ ప్రణాళికలను మరింత విస్తరించాలని సూచించారు.

రక్షణ రంగంతోపాటు ఏరోస్పేస్, అంతరిక్ష పరిశోధనలు, సైబర్ భద్రత, కృత్రిమ మేధ, డ్రోన్ సాంకేతికత వంటి రంగాల్లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ రంగాల్లో పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, స్టార్టప్‌లు కలిసి పనిచేస్తే దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచవచ్చన్నారు.

తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేందుకు త్వరలో ఏరోస్పేస్, రక్షణ రంగ పాలసీ 2.0ను ప్రకటించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో తెలంగాణ వాటాను పెంచడంలో రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించడంతోపాటు, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

రక్షణ పరిశోధనలు, విమానయాన రంగాల్లో హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. డీఆర్‌డీవో, హెచ్ఏఎల్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, మిశ్ర ధాతు నిగమ్ వంటి సంస్థలతోపాటు పలు ప్రైవేటు రక్షణ, విమానయాన సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.

ఈ పారిశ్రామిక పునాదులను ఉపయోగించుకొని అధునాతన రక్షణ ఉత్పత్తుల తయారీ, పరిశోధన, సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

రక్షణ, విమానయాన పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తయారు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడం, పరిశ్రమలువిద్యాసంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలను విస్తరించవచ్చన్నారు.

రక్షణ రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల తయారీ రంగం అభివృద్ధి చెందడంతోపాటు, స్థానిక సంస్థలకు వ్యాపార అవకాశాలు, యువతకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని పరిశ్రమల వర్గాలు భావిస్తున్నాయి.

# ఓటు తొలగించారని ఒక్కరూ ఫిర్యాదు చేయలేదు..

## ఆధారాలు ఉంటే చూపండి: రేవంత్‌కు బీజేపీ సవాల్

**ఓట్ల తొలగింపు పేదలకు వ్యతిరేకంగా బీజేపీ పన్నిన కుట్ర అని సీఎం ఆరోపణ**

**ఆరోపణలకు ఆధారాలు చూపాలని రేవంత్ రెడ్డికి బీజేపీ సవాల్**

**'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' పేరుతో పాదయాత్రలకు సిద్ధమైన బీజేపీ**

**నవంబర్ 1 నుంచి హైదరాబాద్, సిద్దిపేట, కరీంనగర్‌లో బీజేపీ యాత్రలు**

**హైదరాబాద్, అక్టోబర్ 24 (ప్రజావినికిడి):**

తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. తమ ఓటును తొలగించారని రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క ఓటరు కూడా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయలేదని, కానీ కాంగ్రెస్ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీలు, మహిళల ఓట్లను తొలగించి ఎన్నికల్లో గెలవాలని బీజేపీ కుట్ర పన్నుతోందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, లేనివారు అంటూ రెండు రకాల పౌరులను సృష్టిస్తున్నారని, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్రలోనూ బీజేపీ ఇదే పద్ధతిని అనుసరించిందని ఆయన విమర్శించారు. ఈ ఆరోపణలపై శుక్రవారం రాంచందర్ రావు స్పందిస్తూ, "ఇప్పటివరకు ఒక్క ఓటరు కూడా తన ఓటు పోయిందని చెప్పలేదు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాత్రమే వీధుల్లోకి వచ్చి ఓట్లు తొలగించారని అరుస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు తమ ఆరోపణలకు ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు. ఓట్ల తొలగింపు అంశంపై నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరసనలో ఆ పార్టీ నేతలు పాల్గొంటుండడాన్ని కూడా రాంచందర్ రావు తప్పుబట్టారు. దీనికి ప్రతిగా, 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి - అరాచకానికి వ్యతిరేకంగా పోరాడండి' అనే నినాదంతో బీజేపీ పాదయాత్రలు నిర్వహిస్తుందని ప్రకటించారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో ఈ యాత్ర ప్రారంభమై, ఆ తర్వాత సిద్దిపేట, కరీంనగర్‌లో కొనసాగుతుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, బీజేపీ మధ్య ఓటర్ల జాబితా సవరణ అంశం తీవ్ర రాజకీయ వివాదానికి దారితీసింది. భారీ ఎత్తున ఓట్లు తొలగించారని కాంగ్రెస్ ఆరోపిస్తుండగా, ఇది కేవలం నకిలీ, డూప్లికేట్, మరణించిన ఓటర్లను గుర్తించి తొలగించేందుకు ఎన్నికల సంఘం చేపట్టే సాధారణ ప్రక్రియేనని బీజేపీ వాదిస్తోంది.

# రంగారెడ్డి జిల్లా విధులకు హాజరుకాని 54 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలు రద్దు..

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి..



**రంగారెడ్డి,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా పరిధిలో విధులకు హాజరుకాకుండా, షోకాజ్ నోటీసులకు స్పందించని 54 మంది లైసెన్స్ సర్వేయర్ల సేవలను తక్షణమే రద్దు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి తెలిపారు.జిల్లాలో మొత్తం 281 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించగా, వారిలో 102 మంది విధులకు హాజరుకాకపోవడంతో షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. నోటీసులకు స్పందించి 48 మంది తిరిగి విధుల్లో చేరగా, ఎలాంటి స్పందన ఇవ్వని మిగిలిన 54 మంది సర్వేయర్ల సేవలను రద్దు చేసినట్లు వెల్లడించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ సర్వే కార్యక్రమంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వే పనుల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొని,తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.రీ సర్వే పనుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు సర్వేయర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని స్పష్టం చేశారు. విధులకు గైర్హాజరు కావడం, అధికారుల ఆదేశాలను పాటించకపోవడం వంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు.విధులకు హాజరుకాని సర్వేయర్ల స్థానంలో కొత్త లైసెన్స్ సర్వేయర్లను నియమించి,రీ సర్వే పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిగిలిన లైసెన్స్ సర్వేయర్లందరూ ఈ విషయాన్ని గమనించి, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు.

# వాజేడు ప్రెస్ క్లబ్‌కు నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షుడిగా తిప్పనపల్లి రాజు ఏకగ్రీవ ఎన్నిక -జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమానికి పెద్దపీట..

**వాజేడు,అక్టోబర్ 25,(ప్రజావినికిడి):** చెరుకూరులో శనివారం జరిగిన తెలంగాణ ప్రెస్ క్లబ్ వాజేడు మీడియా ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం, అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నాడు నేడు తెలుగు దినపత్రిక సంపాదకులు తిప్పనపల్లి రాజు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.



**జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే లక్ష్యం!**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తూ, నిష్పక్షపాత వార్తలతో ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఐక్యతను కాపాడుతూ, వారి హక్కులు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ప్రెస్ క్లబ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం వివరాలు– అధ్యక్షుడు: తిప్పనపల్లి రాజు, నాడు నేడు తెలుగు దినపత్రిక ఉపాధ్యక్షులుగా ఎస్.కే.షబ్బీర్ పాషా,సూర్య ప్రధాన కార్యదర్శిగా ధనశెట్టి నాగబాబు, తెలంగాణ కేసరికార్యదర్శిగా సిద్దబోయిన సర్వేశ్వరరావు, స్వాతంత్ర టీవీకోశాధికారిగా నూకల రమేష్, మెట్రో న్యూస్కార్యవర్గ సభ్యులు:కే.రత్న శంకర్ (ప్రజాదర్బార్), జెటివి.సత్యనారాయణ (ప్రజావినికిడి) రాము, (ప్రజాకలం), తాటి కిషోర్ (ప్రజాగుండెల సవ్వడి),ఎస్. జీవన్ (టిజి,న్యూస్), కుమారస్వామి (వార్తతరంగాలు), నరసింహ చారి (మనప్రగతి), రాకేష్(దిటైమ్స్ ఆఫ్ తెలంగాణ), కవిరాజు (మన వార్త),సుంకర్ రవి కిరణ్ (బిఆర్కే, న్యూస్). నూతన అధ్యక్షుడు తిప్పనపల్లి రాజు నాయకత్వంలో వాజేడు ప్రెస్ క్లబ్ మరింత బలోపేతమై, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ,ప్రజల గొంతుకగా నిలవాలని, పాత్రికేయుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ మీడియా రంగంలో మంచి మార్పులకు నాంది పలకాలని శుభాకాంక్షలు తెలిపారు.

# శంషాబాద్ లో టిప్పర్ లారీ ఢీకొని మహిళ మృతి





**శంషాబాద్, (ప్రజావినికిడి):** టిప్పర్ లారీ ఢీకొని ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళ మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హిమాయత్‌సాగర్ సర్వీస్ రోడ్డులోని హనుమాన్ దేవాలయం సమీపంలో శనివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెయిలార్దేవ్‌పల్లి పరిధిలోని కాటేదాన్ లక్ష్మీగూడ బాంబే కాలనీకి చెందిన జిగిరి అనిత (40) గృహిణి. శనివారం మధ్యాహ్నం సుమారు 4 గంటల సమయంలో తమ కాలనీకి చెందిన జాతావత్ బాలరాంకు చెందిన టీఎస్ 07ఎఫ్‌జెడ్ 3598 నంబరు గల ద్విచక్ర వాహనంపై కిస్మత్‌పూర్ ప్రాంతానికి పని కోసం వెళ్లారు. పని వెతుక్కొని తిరిగి బాంబే కాలనీకి వస్తుండగా హిమాయత్‌సాగర్ సర్వీస్ రోడ్డులోని హనుమాన్ దేవాలయం సమీపానికి చేరుకున్నారు. ఈ సమయంలో వెనుక నుంచి వచ్చిన టీఎస్ 07 యూఎల్ 5007 నంబరు గల అశోక్ లేలాండ్ టిప్పర్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది.దీంతో అనిత రోడ్డుపై పడిపోగా,లారీ వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. లారీ కొంతదూరం వరకు వెళ్లడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతురాలి భర్త హనుమంతరావు ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టిప్పర్ లారీ డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# చంద్రయాన్ గూడ వద్ద పాటు కాలువ ను మట్టితో పూడ్చివేస్తున్న వైనం..

**కాలువను పూడ్చి పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్న అక్రమార్కులు**

**సంబంధిత శాఖ అధికారులు సహజ నీటి వనరులను కాపాడాలన్న బక్కని నరసింహులు..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ మండలం చంద్రాయన్ గూడ గ్రామ పరిధిలో జాతీయ రహదారి పక్కన పాటు కాలువ సహజ నీటి ప్రవాహం కొరకు బాక్స్ కల్వర్టును ఏర్పాటు చేయగా కొంతమంది ఆక్రమణదారులు,చటాన్ పల్లి నుండి నందిగామలోని అంబచెరువుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారిధ్యంలోని తెలుగుదేశం పార్టీ జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పాటు కాలువను టిడిపి నేతలు వంకాయల నారాయణరెడ్డి,బాల్ రెడ్డి, తదితరులు ఆధ్వర్యంలో పునరుద్ధరించడం జరిగిందన్నారు.చటాన్ పల్లి నుండి సహజ నీటి ప్రవాహముతో నందిగామ లోని 52 ఎకరాలపై చిలుకు సువిశాల అంబచెరువుకు నీరు పారే పాటుకాలువను మట్టి పోసి పూడ్చి వేస్తున్న వైనం పట్ల,ఆక్రమణ గురవుతున్న పాటు కాలువను పరిశీలించిన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, పాటు కలవు ద్వారా నీటి ప్రవాహం సాగేందుకు ఆర్&బీ శాఖ అధికారులు కల్వర్టును నిర్మించగా,పైనున్న చెరువులు నుండి సహజంగా నీరు



అంబ చెరువు ముఖచిత్రం

పారే పాటుకాలువను మట్టి పోసి ఆక్రమణకు యత్నిస్తున్నారనే అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఆక్రమణకు గురవుతున్న



తీరును ఆయన పరిశీలించి,సంబంధిత వివరాలను తెలుసుకున్నారు.ప్రభుత్వ స్థలాలు,ప్రజా అవసరాల కోసం నిర్మించిన కల్వర్టులను,సహజ నీటి ప్రవాహాల కోసం ఏర్పాటు చేసిన పాటు కాలువల పరిరక్షణకు సంబంధిత ఇరిగేషన్,రెవిన్యూ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నందిగామ బాల్ రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎన్.చంద్రశేఖర్ రైతులకు 40% సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** రాష్ట్రంలో ప్రస్తుత ఎల్‌నినో సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున,రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని ప్రభుత్వం సూచిస్తోంది.ఈ నేపథ్యంలో,తక్కువ నీటి వనరులతో సాగు చేసుకునే పంటలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడ్ చౌదరిగూడెం మండలంలోని రైతు వేదికలో రైతులకు 40% సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది.ముఖ్యంగా నల్లరేగడి భూములు,నీటి వసతి పరిమితంగా ఉన్న పొలాల్లో శనగ సాగు ద్వారా అందుబాటులో ఉన్న తేమను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని, నీటి అవసరాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు సూచించడంజరిగింది.వర్షపాతం,నేలలోని తేమ,అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ పంపిణి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము వైస్ చైర్మన్ గోబ్ర్య నాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి,మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, పద్మారాం మాజీ సర్పంచ్ నర్సిములు,రఘురాములు,జె. రవి,సుధాకర్,నాగేందర్, దామోదర్,వ్యవసాయ విస్తరణ అధికారులు సోనీశ్రీ, నర్సిములు పాల్గొనడం జరిగింది.

# పీఎం రాహత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..

**కలెక్టర్ సి. నారాయణ రెడ్డి..**

**రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం**

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):** రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్య సహాయం అందించి, ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పీఎం రాహత్ పథకం అమలుపై సమీక్షించారు.ఈ పథకం కింద అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స అందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో నమోదయ్యే రోడ్డు ప్రమాద కేసులను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని, బాధితుల వివరాల ధ్రువీకరణలో పోలీసులు తక్షణమే స్పందించాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ఆసుపత్రుల చికిత్స ఖర్చులకు సంబంధించిన క్లెయిమ్‌లను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించి, నిబంధనల ప్రకారం ఆమోదించాలని, ఆసుపత్రులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా పర్యవేక్షించాలని






ఆదేశించారు. వైద్య ఆరోగ్య, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు చికిత్సలో జాప్యం జరగకుండా చూడాలన్నారు.నెక్స్ట్‌జెన్ ఎం-పరివాహన్ మొబైల్ యాప్ ద్వారా రోడ్డు ప్రమాదాల సమాచారాన్ని నమోదు చేయడం,పథకం కింద క్లెయిమ్‌ల స్థితిని తెలుసుకోవడంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పథకం అమలులో ఎదురయ్యే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని,జిల్లా రోడ్డు భద్రతా కమిటీ ద్వారా అవసరమైన సాంకేతిక సహకారం పొందాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, రహదారి భద్రతా లోపాలను సరిచేసి, అవసరమైన నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. రవాణా,పోలీస్, వైద్య ఆరోగ్య, ఆర్ అండ్ బి, ఎన్‌హెచ్‌ఏఐ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రమాద బాధితులకు సత్వర వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్‌లు, ఆసుపత్రులు, ట్రామా సెంటర్ల సేవలను సమీక్షించాలని, సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇచ్చి అవసరమైన ప్రక్రియలను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా నమోదైన కేసులు, ఆమోదించిన క్లెయిమ్‌లు, పెండింగ్ కేసులపై సమగ్ర నివేదిక సమర్పించాలని, అన్ని శాఖలు నెలవారీ పురోగతి నివేదికలు అందజేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఆర్ అండ్ బి,రవాణా శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం




- న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే,ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియ సుదీర్ఘకాలం నిలిచిపోయిందని తెలిపారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిన తర్వాత కూడా గతంలో ఈ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రి వెల్లడించారు.

జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాంజర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు,వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేలా, అందరికీ ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు

# ఏంటి ఈ పనులు.! మీకు బాధ్యత లేదా.?

# మీరెప్పుడు మారుతారు.?

**ఫోర్జరీ ఆరోపణల మధ్య బార్ లైసెన్స్ రెన్యువల్స్! -ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదా?**

**ట్రూత్ లాబ్స్ నివేదికలు.. ఎఫ్ఐఆర్ నమోదైనా కొనసాగిన లైసెన్స్ వ్యవహారం!**

**(అనంచిన్ని వెంకటేశ్వరరావు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు, (9440000009)**

**హైదరాబాద్,(ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులకు రంగారెడ్డి జిల్లా సెరిలింగంపల్లి పరిధిలోని ఎం.వి.ఆర్.బార్ & రెస్టారంట్, బార్ లైసెన్స్ వ్యవహారం ఇప్పుడు హైకోర్టు గడప తొక్కింది. అద్దె ఒప్పందాల ఫోర్జరీ,తప్పుడు పత్రాలతో ఎక్సైజ్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకున్నారనే ఆరోపణలపై వ్యాపారవేత్త జెరిపేటి యాదగిరి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

యాదగిరి దాఖలు చేసిన రిట్ పిటిషన్ ప్రకారం తాను యజమానిగా ఉన్న ప్రాంగణాన్ని 2012లో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహణ కోసం మారబోయిన సంతోష్? కాదు, మారబోయిన సందీప్కు నెలకు రూ.40 వేల అద్దెకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. 2012 నవంబర్ 28న కుదిరిన అద్దె ఒప్పందం ఐదేళ్ల కాలానికి మాత్రమేనని, అయితే 2014లో తన సంతకం లేకుండానే మరో అద్దె ఒప్పందం సృష్టించి ఎక్సైజ్ అధికారుల ముందు సమర్పించారని పిటిషనర్ ఆరోపించారు.

### నా సంతకం కాదు.. ట్రూత్ లాబ్స్ నివేదికలతో సంచలనం

ఈ వ్యవహారంలో కీలకంగా ట్రూత్ లాబ్స్ శాస్త్రీయ అభిప్రాయాలను పిటిషనర్ సమర్పించినట్లు రిట్‌లో పేర్కొన్నారు. 01-03-2014 తేదీతో ఉన్న అద్దె ఒప్పందంపై తన సంతకం లేదని ట్రుథ్ లాబ్స్ 06-10-2025 తేదీన అభిప్రాయం ఇచ్చిందని యాదగిరి పేర్కొన్నారు. అంతేకాకుండా, 04-07-2017 తేదీతో ఉన్న మరో అద్దె ఒప్పందంపైనా శాస్త్రీయ పరిశీలన చేయించగా, దానిపైనా తన సంతకం లేదని నివేదికలో నిర్ధారించినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.ఈ రెండు పత్రాలను ఆధారంగా చేసుకుని బార్ లైసెన్స్‌ను కాలానుగుణంగా పొడిగించుకున్నారని పిటిషనర్ ఆరోపించారు.

### ఫిర్యాదుల తర్వాత కూడా లైసెన్స్ రెన్యువల్?

ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. ఫోర్జరీ ఆరోపణలతో పాటు ట్రూత్ లాబ్స్ నివేదికలను జతచేసి 13-10-2025న ఎక్సైజ్ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినప్పటికీ, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోలేదని పిటిషనర్ ఆరోపించారు. అంతకుముందే 08-07-2025న కూడా బార్ లైసెన్స్ రెన్యువల్ చేయవద్దంటూ ప్రతినిధిత్వం ఇచ్చినట్లు రిట్‌లో పేర్కొన్నారు. అయినప్పటికీ అధికారులు లైసెన్స్‌ను కొనసాగిస్తూ వచ్చారని ఆయన ఆరోపించారు.

### పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత వివాదం మరింత తీవ్రం

ట్రూత్ లాబ్స్ నివేదికల అనంతరం 15-11-2025న చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నెం.1333/2025 నమోదు చేసినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు.రిట్ ప్రకారం,ఈ ఎఫ్ఐఆర్ లో బిఎన్ఎస్ సెక్షన్లు 318(4), 336(3),340(2) కింద కేసు నమోదైంది. అంటే ఒకవైపు పత్రాల నిజస్వరూపంపై శాస్త్రీయ నివేదికలు ఉన్నాయని పిటిషనర్ చెబుతుండగా, మరోవైపు ఈ అంశంపై క్రిమినల్ కేసు కూడా నమోదైందని రిట్‌లో పేర్కొన్నారు.




### ఎక్సైజ్ అధికారుల పాత్రపైనా ప్రశ్నలు!

పిటిషనర్ ఆరోపణలు కేవలం బార్ నిర్వహిస్తున్న వ్యక్తులకే పరిమితం కాలేదు.ఫోర్జరీగా పేర్కొంటున్న అద్దె ఒప్పందాలు ఎక్సైజ్ అధికారుల ముందు సమర్పించబడ్డాయని,వాటి ఆధారంగా లైసెన్స్ రెన్యువల్స్ జరిగాయని ఆయన ఆరోపించారు.




అంతేకాకుండా, తాను పలుమార్లు ఎక్సైజ్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసి, లైసెన్స్ రెన్యువల్ చేయవద్దని కోరినా చర్యలు తీసుకోలేదని రిట్‌లో పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత అధికారుల వ్యవహారశైలిపైనా న్యాయపరమైన పరిశీలన అవసరమని పిటిషనర్ కోరుతున్నారు.

### హైకోర్టు తలుపు తట్టిన యాదగిరి

అధికారుల నుంచి స్పందన రాకపోవడంతో చివరకు ఆర్టికల్ 226 కింద హైకోర్టును ఆశ్రయించినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. బార్ లైసెన్స్‌ను రద్దు చేయడం, ఫోర్జరీ మరియు తప్పుడు ప్రకటనలపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం, సంబంధిత వ్యక్తుల పేర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం, అలాగే తమ ఫిర్యాదులపై చర్యలు తీసుకోని ఎక్సైజ్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టును కోరారు.

### ఇప్పుడు అసలు ప్రశ్నలు ఇవే!

ఫోర్జరీగా ఆరోపిస్తున్న అద్దె ఒప్పందాల ఆధారంగా బార్ లైసెన్స్ ఎలా రెన్యువల్ అయ్యింది?

ట్రూత్ లాబ్స్ నివేదికలను ఎక్సైజ్ అధికారులు పరిశీలించారా?ఎఫ్ఐఆర్ నమోదైన తర్వాత కూడా లైసెన్స్ వ్యవహారంపై శాఖ ఏ చర్యలు తీసుకుంది?

అధికారులకు ముందుగానే ఫిర్యాదులు అందినట్లయితే వాటిపై తీసుకున్న చర్యలేమిటి?

పత్రాల నిజస్వరూపంపై క్రిమినల్ దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో లైసెన్స్ రెన్యువల్‌కు ఆధారం ఏమిటి.?ఈ ప్రశ్నలకు ఎక్సైజ్ శాఖ నుంచి స్పష్టమైన సమాధానం రావాల్సి ఉంది. అయితే, పిటిషన్‌లో చేసిన ఆరోపణలు మరియు ట్రూత్ ల్యాబ్ నివేదికలపై తుది చట్టపరమైన నిర్ణయం సంబంధిత దర్యాప్తు/న్యాయ ప్రక్రియలోనే తేలాల్సి ఉంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# కన్నెపల్లి పంప్ హౌసు అలాగే మేడిగడ్డ సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం..



**హైదరాబాద్,(ప్రజావినికిడి):**



మేడిగడ్డ వద్ద ఇప్పటికే 751 టీఎంసీల నీళు కిందికి వదిలేశారని,అందులో 200 టీఎంసీల నీళ్లు లిఫ్ట్ చేసినా హైదరాబాద్ తాగునీటి సమస్యతో పాటు,రైతులకు నీళ్లు అందించేవారని తెలిపిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.ఇప్పటికీ కూడా మేడిగడ్డ వద్ద 22 వేల క్యూసెక్కుల నీళ్లు దిగువకు పారుతున్నయి.ఈ నీటిని లిఫ్ట్ చేసి కాళేశ్వరం ద్వారా నీళ్లు అందిస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని,కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోయిందని చేసిన దుష్ప్రచారం తెలిసిపోతుందని నీటిని ఎత్తడం లేదు.వీటిని ప్రజలకు చూపించి,ఇప్పటికైనా నీటిని లిఫ్ట్ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కన్నెపల్లి పంప్ హౌసు సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,కేపీ వివేకానంద,మాధవరం కృష్ణారావు,మర్రి రాజశేఖర్ రెడ్డి,బండారు లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.చంద్రశేఖర్ రైతులకు 40% సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రాష్ట్రంలో ప్రస్తుత ఎల్‌నినో సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున,రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని ప్రభుత్వం సూచిస్తోంది.ఈ నేపథ్యంలో,తక్కువ నీటి వనరులతో సాగు చేసుకునే పంటలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడ్ చౌదరిగూడెం మండలంలోని రైతు వేదికలో రైతులకు 40% సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది.ముఖ్యంగా నల్లరేగడి భూములు,నీటి వసతి పరిమితంగా ఉన్న పొలాల్లో శనగ సాగు ద్వారా అందుబాటులో ఉన్న తేమను సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని, నీటి అవసరాన్ని తగ్గించుకోవచ్చని రైతులకు సూచించడంజరిగింది.వర్షపాతం, నేలలోని తేమ,అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ పంపిణి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము వైస్ చైర్మన్ గోబ్య్రా నాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి,మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, పద్మారాం మాజీ సర్పంచ్ నర్సిములు,రఘురాములు,జె. రవి,సుధాకర్,నాగేందర్, దామోదర్,వ్యవసాయ విస్తరణ అధికారులు సోనీశ్రీ, నర్సిములు పాల్గొనడం జరిగింది.

# పట్టభద్రుల ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**



పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన పట్టభద్రులను గుర్తించి,వారితో ఓటరు నమోదును పూర్తి చేయించాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పిస్తూ,ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఓటరు నమోదు పురోగతి,గ్రామాల వారీగా చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి ఆర్డీఓ ఎన్.ఆర్.సరిత



**షాద్‌నగర్, (ప్రజావినికిడి):**రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్.సరిత విజ్ఞప్తి చేశారు.ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి తేదీ అని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ఫారం-18 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే పట్టభద్రులు అవసరమైన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.సంబంధిత మున్సిపల్ కార్యాలయం లేదా తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాల వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు.అర్హత: 31.10.2023 నాటికి కనీసం మూడు సంవత్సరాల క్రితం డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెబ్‌సైట్:సీఈఓ తెలంగాణఅర్హులైన పట్టభద్రులందరూ గడువులోగా ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకొని,రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్. సరిత కోరారు.

# మలక్ పేట యశోద ఆసుపత్రిలో అత్యవసర న్యూరో సర్జరీ

### స్పృహ కోల్పోయిన 76 ఏళ్ల వృద్ధుడి ప్రాణాలు కాపాడిన వైద్యులు -షాద్ నగర్ మీడియా సమావేశంలో వెల్లడించిన వైద్యులు

**షాద్‌నగర్,(ప్రజావినికిడి):**
అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిన 76 ఏళ్ల వృద్ధుడికి మలక్‌పేట్ లోని యశోద హాస్పిటల్స్ నిపుణులు అరుదైన, అత్యవసర న్యూరో సర్జరీ నిర్వహించి ప్రాణాలు కాపాడారు.

**షాద్‌నగర్ లోని దేవి గ్రాండ్ హోటల్ లో వెల్లడించిన యశోద వైద్యులు**

షాద్‌నగర్ లోని దేవి గ్రాండ్ హోటల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్స్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎస్.సాయిజ్ కృష్ణన్,క్రిటికల్ కేర్ నిపుణుడు,డాక్టర్ ఆదిత్య,ఈ కేసు వివరాలను వెల్లడించారు.

**ఘటన వివరాలు మెదడులో రక్తస్రావం**

బాధిత వృద్ధుడు అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడంతో పాటు కుడి చేయి,కుడి కాలు పక్షవాతానికి గురై తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారని తెలిపారు. వైద్యులు నిర్వహించిన సీటీ స్కాన్ పరిశీలనలో మెదడులోని కుడివైపు భాగంలో




రక్తస్రావం జరిగి మెదడుపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి సమస్య వచ్చినట్లు గుర్తించారు.సీటీ ఎన్జియోగ్రామ్ లో రక్తస్రావం విస్తరించి మెదడు నిర్మాణం 7 మిల్లీమీటర్ల వరకు పక్కకు జరిగినట్లు గమనించినట్లు చెప్పారు.

**అత్యవసర శస్త్రచికిత్స ఈ వీడి ప్రక్రియ**

బాధితుడి ప్రాణాపాయ స్థితిని గుర్తించిన న్యూరోసర్జరీ బృందం జనరల్ అనస్థీషియా కింద రైట్ ఫ్రంటల్ బర్ హోల్ ప్రక్రియ ద్వారా 'ఎక్స్‌టర్నల్ వెంట్రిక్యులర్ డ్రైనేజ్' అమర్చామని తెలిపారు.దీని ద్వారా మెదడులోని ద్రవాన్ని బయటకు తీస్తూ మెదడుపై ఉన్న తీవ్రమైన ఒత్తిడిని సమర్థవంతంగా తగ్గించినట్లు వివరించారు.

**క్రిటికల్ కేర్ & నిరంతర పర్యవేక్షణ**

శస్త్రచికిత్స అనంతరం రోగికి వెంటిలేటర్ మద్దతుతో ప్రాణవాయువు అందిస్తూ, మెదడు వాపును నివారించేందుకు తగిన మందులు అందించామని తెలిపారు.అనంతరం క్రమంగా వెంటిలేటర్ సహాయాన్ని తగ్గించి, గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణుల సలహాతో ద్వారా పోషకాహారం అందించినట్లు చెప్పారు.

**ప్రస్తుత పరిస్థితి మెరుగు**

ప్రస్తుతం రోగి స్పృహలోకి వచ్చి వైద్యుల ఆదేశాలను పాటిస్తున్నారని,గుండె స్పందన అదేవిధంగా రక్తప్రసరణ స్థిరంగా ఉన్నాయని వైద్యులు తెలిపారు. మెరుగైన ఆరోగ్య పురోగతి నమోదు కావడంతో తదుపరి కోలుకోవడం కోసం రోగిని పునరావాస కేంద్రానికి తరలించినట్లు యశోద హాస్పిటల్స్ వైద్య బృందం వెల్లడించింది.

# బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్‌కు ఘన స్వాగతం పలికిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్ నగర్,(ప్రజావినికిడి):** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జిగా తిరిగి నియమితులైన సునీల్ బన్సల్ తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా విమానాశ్రయంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బిజెపి తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ శాలువాతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు,జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గణేష్, మహేందర్, శ్రీరాములు యాదవ్, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అర్జున్ రెడ్డి,యశేశ్విన్, సింధు రెడ్డితో పాటు షాద్‌నగర్,రంగారెడ్డి జిల్లా,హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సునీల్ బన్సల్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ రాజకీయాల్లో, పార్టీ సంస్థాగత నిర్మాణంలో సునీల్ బన్సల్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ఉత్తరప్రదేశ్,ఒడిశా, పశ్చిమ



బెంగాల్ రాష్ట్రాల్లో బీజేపీ బలోపేతానికి, పార్టీ అధికారంలోకి రావడానికి ఆయన అందించిన సంస్థాగత సేవలు ప్రశంసనీయమని అన్నారు.విద్యార్థి పరిషత్‌లో పనిచేసిన రోజుల నుంచి సునీల్ బన్సల్ తో తనకు మంచి పరిచయం,ఆత్మీయ అనుబంధం ఉందని శ్రీవర్ధన్ రెడ్డి గుర్తుచేసుకున్నారు.గతంలో సునీల్ బన్సల్ షాద్‌నగర్‌లోని తన నివాసానికి విచ్చేసిన సందర్భాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు విమానాశ్రయంలో ఇరువురి మధ్య జరిగిన ఆత్మీయ పలకరింపు ప్రత్యేకంగా నిలిచింది.సునీల్ బన్సల్ మార్గదర్శకత్వంలో తెలంగాణలో బీజేపీ సంస్థాగతంగా మరింత బలోపేతమై, రానున్న ఎన్నికల్లో విజయాలు సాధిస్తుందనే విశ్వాసాన్ని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపుతూ,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ తెలంగాణలో బీజేపీ విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నశా ముక్త్ భారత్-డ్రగ్ ఫ్రీ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### స్థానిక బీఏఎం డిగ్రీ కాలేజ్ లో మై భారత్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

### పాల్గొన్న కౌన్సిలర్ ప్యాట అశోక్ కుమార్



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
పట్టణం లోని స్థానిక బీఏఎం డిగ్రీ కాలేజ్ లో మై భారత్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన అలాగే యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ప్రణయ్ కుమార్,9వ వార్డు కౌన్సిలర్ అశోక్ కుమార్ ప్యాట.
పూర్వ ఏబీవీపీ నాయకులు సూర్య ప్రకాశ్,కళాశాల నిర్వాహకులు విజయ్,మై భారత్ కోఆర్డినేటర్ మహేష్,బీజేవైఎం నాయకులు దాదే మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అశోక్ ప్యాట మాట్లాడుతూ, మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి యువతను కాపాడుకొని,ఆరోగ్యవంతమైన అలాగే శక్తివంతమైన సమాజాన్ని నిర్మించేందుకు నశా ముక్త్ భారత్-డ్రగ్ ఫ్రీ భారత్ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల వినియోగం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా అతని కుటుంబాన్ని, సమాజాన్ని,చివరకు దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు.ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు బానిసలైతే వారి ఆరోగ్యం,చదువు,ఉపాధి, కుటుంబ సంబంధాలు అలాగే భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. క్షణికమైన మత్తు కోసం అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని యువతకు విజ్ఞప్తి చేశారు.
డ్రగ్స్‌కు బానిసైన యువతను నిందించడం పరిష్కారం కాదు. వారికి సరైన అవగాహన, కుటుంబ సహకారం,కౌన్సెలింగ్ అదేవిదంగా అవసరమైన చికిత్స అందించి తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి సమాజం సహకరించాలి. అని అశోక్ కుమార్ ప్యాట పేర్కొన్నారు.పాఠశాలలు, కళాశాలలు అలాగే యువజన సంఘాల స్థాయిలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరంఉందన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనలో వచ్చే మార్పులను గమనిస్తూ, వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. యువత క్రీడలు, విద్య,సామాజిక సేవ, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూలమైన రంగాల వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు.
మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం వంటి కార్యకలాపాలను అరికట్టడంలో పోలీసు అలాగే సంబంధిత ప్రభుత్వ శాఖలకు ప్రజలు సహకరించాలని కోరారు.మన పరిసరాల్లో యువతకు డ్రగ్స్ అందించే ముఠాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే బాధ్యతాయుతంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.జీవితానికి యెస్ చెప్పుదాం.యువతను కాపాడుకుందాం,కుటుంబాలను నిలబెట్టుకుందాంనశా ముక్త్ భారత్‌ను నిర్మిద్దాం..డ్రగ్ ఫ్రీ భారత్‌ను సాధిద్దాం..
అనే నినాదాన్ని ప్రతి ఇంటికి,ప్రతి విద్యాసంస్థకు, ప్రతి యువకుడికి చేరవేయాలని పిలుపునిచ్చారు.
మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కేవలం ప్రభుత్వం లేదా పోలీసుల బాధ్యత మాత్రమే కాదని,ప్రజలు,ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,యువజన సంఘాలు అలాగే స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పనిచేసినప్పుడే ఆశించిన




ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.
మన యువత చేతిలో డ్రగ్స్ కాదు..పుస్తకాలు ఉండాలి. మత్తు పదార్థాలు కాదు..వారి మనసులో గొప్ప లక్ష్యాలు ఉండాలి.వ్యసనం కాదు..విద్య, క్రీడలు,ఉపాధి వారి జీవిత మార్గం కావాలి.ప్రతి యువకుడు తన జీవితాన్ని, కుటుంబాన్ని ప్రేమిస్తూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటానని సంకల్పం చేయాలని అశోక్ కుమార్ ప్యాట కోరారు.నేటి యువతను డ్రగ్స్ నుంచి కాపాడుకోవడం అంటే రేపటి భారతదేశాన్నికాపాడుకోవడమేనని పేర్కొన్నారు.నశా ముక్త్ భారత్-డ్రగ్ ఫ్రీ భారత్అనేది కేవలం ఒక నినాదంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మారాలని,ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములై మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అశోక్ కుమార్ ప్యాట పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో దారుణం.. బాలికపై సామూహిక అత్యాచారం.. ఏడుగురి అరెస్ట్

### నిందితుల్లో ముగ్గురు మైనర్లు ఉన్నారన్న పోలీసులు

### దసరా రోజు బాలికను కిడ్నాప్ చేసి అఘాయిత్యం

### పోక్సో చట్టం కింద కేసు నమోదు

### నిందితులకు డ్రగ్స్ టెస్టుల్లో నెగెటివ్

**అక్టోబర్ 24(ప్రజావినికిడి):**
తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. 15 ఏళ్ల బాలికపై ఏడుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు మైనర్లు సహా నిందితులందరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల కథనం ప్రకారం.. దసరా పండుగ రోజున బాలిక తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను



గమనించిన నిందితులు, ఆమెను కిడ్నాప్ చేసి సమీపంలోని మరో గ్రామానికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. మరుసటి రోజు ఉదయం బాధితురాలిని ఆమె గ్రామ సమీపంలో వదిలిపెట్టి వెళ్లిపోయారు. ఇంటికి చేరుకున్న బాలిక జరిగిన దారుణాన్ని తల్లిదండ్రులకు వివరించడంతో, వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.
ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. మద్దూరు ఎస్సై ఎండి.ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం, నిందితులు చెరియాల్ పట్టణం, ధూల్‌మిట్ట గ్రామానికి చెందినవారిగా గుర్తించారు. ఏడుగురినీ అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా, న్యాయస్థానం వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. నిందితులకు డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, వారు మాదకద్రవ్యాలు సేవించిన ఆనవాళ్లు కనిపించలేదని పోలీసులు స్పష్టం చేశారు. చట్ట ప్రకారం బాధితురాలు, నిందితుల్లోని మైనర్ల వివరాలను గోప్యంగా ఉంచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.

# ధరల సెగతో పేదోడి విలవిల..

**కొనలేడు..కొన్నా కడుపునిండా తినలేడు..**

**బియ్యం నుంచి పప్పుల వరకు, కూరగాయల నుంచి వంటనూనె వరకు ధరల పోటు..**

**ఆదాయం అంతంతే.. ఖర్చులు కొండంత, సామాన్యుడి నెలవారీ బడ్జెట్ తలకిందులు..**

**మార్కెట్‌లో ధరల మంటలు.. సామాన్యుడికి తప్పని తిప్పలు..**




**హైదరాబాద్,(ప్రజావినికిడి):** ఆకాశాన్నంటుతున్న నిత్యావసరాల ధరలు.. కుంచించుకుపోతున్న సామాన్యుడి కొనుగోలు శక్తి.. రోజురోజుకూ భారమవుతున్న కుటుంబ బడ్జెట్, ఒకప్పుడు వారానికి సరిపడా కూరగాయలు కొనుగోలు చేసిన డబ్బుతో ఇప్పుడు సంచి నిండా సరుకులు రావడం లేదనే ఆవేదన వినిపిస్తోంది. బియ్యం, పప్పులు,ఉప్పు, వంటనూనె, కూరగాయలు.. ఏది కొనాలన్నా ధరల లెక్కలు వేయాల్సిన పరిస్థితి. మార్కెట్‌కు వెళ్తే జేబు ఖాళీ.. ఇంటికి వస్తే సంచి ఖాళీ,రెక్కలు ముక్కలు చేసుకుని సంపాదించినా కుటుంబ అవసరాలు తీరడం కష్టంగా మారుతోందని పరిమిత ఆదాయం కలిగిన కుటుంబాలు వాపోతున్నాయి. కూలీ పెరగదు.. జీతం పెరగదు.. కానీ ఖర్చులు మాత్రం పెరుగుతూనే ఉంటే సామాన్యుడు బతకడం ఎలా? పేదవాడి పళ్లెంలో అన్నం ఉండాలి.. అందులో పప్పు, కూర ఉండాలి. కానీ వాటి ధరలే భారమైతే కుటుంబాలు తమ అవసరాలను ఎలా తీర్చుకోవాలి.? నిత్యావసరాల ధరలపై సమీక్ష, మార్కెట్ పర్యవేక్షణ, సరసమైన ధరలకు సరుకుల సరఫరా..ఇవన్నీ ఇప్పుడు కీలకంగా మారాయి.

## బడ్జెట్ బేజారు.. బతుకు భారమే

రోజువారీ కూలీపై ఆధారపడే కార్మికుడు,చిన్న ఉద్యోగి,ఆటో డ్రైవర్,చిరు వ్యాపారి,ఇలా పరిమిత ఆదాయంతో జీవించే కుటుంబాలకు ప్రతి రూపాయి విలువైనదే.నెల ప్రారంభంలో వచ్చిన జీతం లేదా కూలీ డబ్బును ఇంటి అద్దె,విద్యుత్ బిల్లు,పిల్లల చదువులు, ప్రయాణ ఖర్చులు, మందుల కోసం పంచాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తంతో నెలంతా సరుకులు కొనుగోలు చేయాలి. నిత్యావసరాల ధరలు పెరిగితే ఈ లెక్కలన్నీ తారుమారవుతున్నాయి.

ఒక కుటుంబానికి నెలకు ఎంత బియ్యం అవసరం? పప్పులు ఎంత కొనాలి.? వంటనూనె ఎంతకాలం సరిపోతుంది.? వారానికి ఎన్ని కూరగాయలు కొనాలి.? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతుక్కోవాల్సి వస్తోంది. అవసరమైన సరుకులన్నీ ఒకేసారి కొనలేక కొన్నింటిని వాయిదా వేయడం, కొనుగోలు పరిమాణాన్ని తగ్గించుకోవడం వంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నా, వృద్ధులకు అవసరమైన ఆహారం సమకూర్చాలన్నా ఖర్చుల భారం అడ్డుపడుతోంది. ఆదాయంలో పెరుగుదల లేకుండా ఖర్చులు పెరుగుతుంటే కుటుంబాల పొదుపు కరిగిపోవడం, అవసరాలకు అప్పులు చేయాల్సి రావడం వంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. సంపాదన పరిమితం.. అవసరాలు అపరిమితం, ధరల భారాన్ని మోయలేక సామాన్యుడి కుటుంబ బడ్జెట్ కుదేలవుతోంది.

## కూరగాయల మార్కెట్‌కు వెళ్తేనే గుండె గుబేల్..

టమాటా, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, వంకాయ, బెండకాయ, దొండకాయ, ఆకుకూరలు.. ఇవి ప్రతి ఇంటి వంటలో కనిపించే సాధారణ పదార్థాలు. అయితే మార్కెట్‌లో ధరలు పెరిగినప్పుడు వాటి ప్రభావం నేరుగా కుటుంబ ఖర్చులపై పడుతుంది. ఒకప్పుడు రెండు మూడు రకాల కూరగాయలు కొనేవారు ఇప్పుడు ఒకటి లేదా రెండు రకాలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోందని పలువురు వినియోగదారులు చెబుతున్నారు.

కిలో ఉల్లిపాయలు రూ.60 నుంచి రూ.80 వరకు పలుకుతున్నాయని వినియోగదారులు పేర్కొంటున్నారు. అయితే ప్రాంతం, నాణ్యత,విక్రయ కేంద్రాన్ని బట్టి ధరలు మారవచ్చు. అందువల్ల స్థానిక మార్కెట్లలో ధరలను నిర్ధారించడం అవసరం. అయినప్పటికీ కూరగాయల ధరల్లో వచ్చే మార్పులు పరిమిత ఆదాయం కలిగిన కుటుంబాలపై గణనీయమైన ప్రభావం చూపుతాయి.

కూరగాయల ధరలు పెరిగినప్పుడు రైతుకు అదే స్థాయిలో ప్రయోజనం దక్కుతోందా? లేక రవాణా,నిల్వ, మధ్యవర్తుల మార్జిన్ల కారణంగా వినియోగదారుడిపై భారం పెరుగుతోందా? అనే అంశాలను పరిశీలించాలి. పంట దిగుబడులు, వాతావరణ పరిస్థితులు, సరఫరా, డిమాండ్ వంటి అంశాలూ ధరలపై ప్రభావం చూపుతాయి. కాబట్టి ధరల పెరుగుదలకు కారణాలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

రైతుకు గిట్టుబాటు ధర దక్కాలి.. వినియోగదారుడికి అందుబాటు ధరకు కూరగాయలు లభించాలి,ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడమే లక్ష్యం కావాలి.

## కందిపప్పు ధర కాటు..నూనె ప్యాకెట్ భారం..

అన్నంతో పాటు పప్పు ఉంటేనే భోజనం పూర్తయిందనే భావన అనేక కుటుంబాల్లో ఉంది. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు, శనగపప్పు వంటి వాటి ధరలు పెరిగితే కుటుంబాలు కొనుగోళ్లను తగ్గించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. పప్పుల వినియోగం తగ్గితే ముఖ్యంగా పిల్లలు, వృద్ధులకు అవసరమైన పోషకాహారంపై ప్రభావం పడే అవకాశం ఉంది.

మరోవైపు వంటనూనె ధరలూ కుటుంబ బడ్జెట్‌లో ముఖ్యమైన భాగంగా మారుతున్నాయి. వంటనూనె ప్యాకెట్ ధర రూ.180200 వరకు ఉంటోందని వినియోగదారులు చెబుతున్నారు. అయితే నూనె రకం,ప్యాకెట్ పరిమాణం, బ్రాండ్, దుకాణాన్ని బట్టి ధరలు మారుతాయి. కాబట్టి ఈ ధరలను స్థానిక మార్కెట్‌లో నిర్ధారించుకోవాలి

ఒకేసారి బియ్యం, పప్పులు,నూనె, ఉప్పు,మసాలా దినుసులు కొనుగోలు చేయాల్సి వస్తే ఖర్చు గణనీయంగా పెరుగుతుంది. నెలవారీ ఆదాయంలో పెద్ద భాగం సరుకులకే ఖర్చయితే పిల్లల చదువులు,వైద్య అవసరాలు, ఇతర అత్యవసర ఖర్చులకు డబ్బు మిగలదు.

నిత్యావసరాల ధరలు పెరగడం కేవలం కొనుగోలు సమస్యగా మిగలదు.అది కుటుంబాల ఆహారపు అలవాట్లను, పొదుపును, జీవన ప్రమాణాలను ప్రభావితం చేయగలదు. అందుకే ధరల పెరుగుదలపై ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలి.

## బియ్యం సంచి కొనాలన్నా లెక్కలే..

పేద, మధ్యతరగతి కుటుంబాలకు బియ్యం ప్రధాన ఆహారం. బియ్యం,ఉప్పు, పప్పులు,నూనె, కూరగాయలు విలాస వస్తువులు కావు. ఇవి నిత్యం అవసరమయ్యే కనీస సరుకులు. వాటి ధరలు పెరిగితే ఇతర అవసరాల కోసం కేటాయించిన డబ్బును తగ్గించుకోవాల్సి వస్తుంది.

పిల్లల స్కూలు ఫీజు చెల్లించాలా.? ఇంటికి బియ్యం కొనాలా.? అనారోగ్యంతో ఉన్న కుటుంబ సభ్యుడికి మందులు తెచ్చిపెట్టాలా.? అనే పరిస్థితి తలెత్తడం ఆందోళనకరం. కుటుంబ బడ్జెట్ సరిపోకపోతే పొదుపు సొమ్మును ఖర్చు చేయాల్సి రావచ్చు. పొదుపు లేకపోతే అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.

ప్రభుత్వాలు పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ఎంత ముఖ్యమో, వారు తమ ఆదాయంతో కనీస అవసరాలను తీర్చుకోగలిగే పరిస్థితులు కల్పించడం కూడా అంతే ముఖ్యం.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులకు బియ్యం అందుతున్నప్పటికీ,ఇతర నిత్యావసరాల ధరలు కుటుంబ ఖర్చులపై ప్రభావం చూపుతూనే ఉంటాయి.

సంక్షేమం అంటే పథకాలు అందించడమే కాదు.

## ధరల నియంత్రణపై పర్యవేక్షణ ఏది.?

మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయనే ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలి. రైతుబజార్లు, హోల్‌సేల్ మార్కెట్లు,రిటైల్ దుకాణాల్లో ధరల పరిస్థితిని సమీక్షించాలి.ఒకే ప్రాంతంలో దుకాణాల మధ్య ధరల్లో వ్యత్యాసాలు ఉంటే వాటికి కారణాలను తెలుసుకోవాలి. తూకాల్లో మోసాలు,ధరల వివరాలు ప్రదర్శించకపోవడం, వినియోగదారుల నుంచి అధిక వసూళ్లు చేయడం వంటి ఉల్లంఘనలు ఉన్నాయా అనే అంశాలను తనిఖీ చేయాలి. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించడం వంటి ఫిర్యాదులు వస్తే ఆధారాలతో విచారణ జరిపి, తప్పు చేసినవారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

ధరలు పెరిగిన తర్వాత మాత్రమే స్పందించడం కాకుండా, సరఫరా వ్యవస్థలో సమస్యలను ముందుగానే గుర్తించాలి. రైతుబజార్లను బలోపేతం చేయడం, అవసరమైన చోట సరసమైన ధరలకు సరుకులు అందించే ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం, మార్కెట్ ధరల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడం వంటి చర్యలు ఉపశమనం కలిగించవచ్చు.

ధరల నియంత్రణకు సంబంధించిన చర్యలు తీసుకున్నప్పుడు వాటి ఫలితాలు ప్రజలకు కనిపించాలి.ఏ సరుకు ధర ఎంత ఉంది? ఎందుకు పెరిగింది? సరఫరాలో సమస్య ఏమిటి? దాన్ని పరిష్కరించేందుకు ఏ చర్యలు తీసుకుంటున్నారు? అనే వివరాలు స్పష్టంగా ఉండాలి.

## వ్యాపారుల లాభాలే ముఖ్యమా, వినియోగదారుడి కష్టాలు పట్టవా.?

వ్యాపారం చేయడం ప్రతి ఒక్కరి హక్కు. అయితే వినియోగదారులను మోసం చేయడం, తూకాల్లో తేడాలు చూపడం, నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలు వసూలు చేయడం సమర్థనీయం కాదు.కొందరు వ్యాపారులు అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తే సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి.

అదే సమయంలో ప్రతి ధరల పెరుగుదలకు వ్యాపారులే కారణమని భావించడం కూడా సరికాదు. ఉత్పత్తి వ్యయం, రవాణా, సరఫరా, నిల్వలు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలన్నింటినీ పరిశీలించిన తర్వాతే కారణాలను నిర్ధారించాలి. తప్పులు ఉన్నచోట చర్యలు తీసుకోవాలి. ధరల పెరుగుదలకు కారణమైన అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలి.

రైతు,వ్యాపారి, వినియోగదారుడు..ఈ మూడు వర్గాల ప్రయోజనాల మధ్య సమతుల్యత అవసరం.రైతుకు నష్టం జరగకూడదు. వ్యాపారం న్యాయబద్ధంగా సాగాలి. వినియోగదారుడికి సరసమైన ధరకు సరుకు అందాలి.ఈ లక్ష్యాలను సాధించేందుకు పారదర్శకమైన మార్కెట్ వ్యవస్థ అవసరం.

## పాలకులకు పేదోడి వంటిల్లు కనిపించడం లేదా.?

ఎన్నికల సమయంలో పేదల సంక్షేమం, ప్రజల అభ్యున్నతి, జీవన ప్రమాణాల మెరుగుదల గురించి రాజకీయ పార్టీలు హామీలు ఇస్తుంటాయి. అయితే ప్రజలు తమ రోజువారీ జీవితాల్లోనూ ఆ సంక్షేమం ప్రతిఫలించాలని ఆశిస్తారు. ముఖ్యంగా ఆహారం వంటి కనీస అవసరాల విషయంలో కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురికాకుండా చూడటం ప్రభుత్వాల బాధ్యత.

రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసరాల ధరలపై సమీక్ష నిర్వహించి, జిల్లాల వారీగా ధరల వివరాలు సేకరించాలి. రైతుబజార్ల పనితీరును పరిశీలించాలి. సరఫరాలో అంతరాయాలు ఉన్నాయా.? నిల్వలు సరిపడా ఉన్నాయా.? ధరలు ఎందుకు పెరుగుతున్నాయి.? అనే అంశాలను సంబంధిత శాఖలు విశ్లేషించాలి. అవసరమైన చోట ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలి.

ప్రజలకు కావాల్సింది ప్రకటనలు మాత్రమే కాదు.. మార్కెట్‌కు వెళ్లినప్పుడు కనిపించే ఉపశమనం. నెలవారీ బడ్జెట్ వేసుకున్నప్పుడు మిగిలే కొంత సొమ్ము..పిల్లలకు పౌష్టికాహారం అందించగలిగే భరోసా. అప్పులు చేయకుండా కుటుంబాన్ని నెట్టుకురాగలిగే అవకాశం.

## పేదవాడి పళ్లెంలో అన్నం..అదే అసలైన భరోసా..

నిత్యావసరాల ధరలు పెరిగినప్పుడు ఎక్కువగా ప్రభావితమయ్యేది పరిమిత ఆదాయంతో జీవించే కుటుంబాలే. ఖర్చులను తగ్గించుకునే అవకాశాలు వారికి తక్కువ. ఆహారం, మందులు,పిల్లల చదువు వంటి అవసరాలను పూర్తిగా వాయిదా వేయలేరు. అందుకే ధరల పెరుగుదల కేవలం మార్కెట్ సమస్య కాదు.. సామాజిక సంక్షేమానికి సంబంధించిన అంశం కూడా.

ధరలపై సమగ్ర సమీక్ష,సరఫరా వ్యవస్థలో పారదర్శకత, అక్రమ నిల్వలపై పర్యవేక్షణ, రైతుబజార్ల బలోపేతం, సరసమైన ధరలకు సరుకుల లభ్యత..ఇవన్నీ ప్రజలకు ఉపశమనం కలిగించగల చర్యలు.వీటిని సమర్థంగా అమలు చేయడంతోపాటు ఫలితాలను ప్రజలకు తెలియజేయాలి.




# సివిల్స్ కోచింగ్ విద్యార్థులకు అండగా తెలంగాణ ప్రభుత్వం..

## ఆర్థిక సాయం పెంపు



**అక్టోబర్ 24:(ప్రజావినికిడి):** సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్న బీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. హైదరాబాద్‌లోని సైదాబాద్ బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందుతున్న 100 మంది అభ్యర్థులకు అందించే ఆర్థిక సాయాన్ని గణనీయంగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. పెంచిన మొత్తాలను వచ్చే నెల నుంచే అమలు చేయనున్నట్లు ప్రకటించింది.వివరాల్లోకి వెళితే, సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇప్పటివరకు నెలకు రూ.5,000గా ఉన్న స్టైఫండ్‌ను రూ.7,000కు పెంచారు. అదేవిధంగా, పుస్తకాల కొనుగోలు కోసం ఒకేసారి ఇచ్చే బుక్ ఫండ్‌ను రూ.5,000 నుంచి ఏకంగా రూ.10,000కు రెట్టింపు చేశారు. ఈ పెంచిన మొత్తాలను విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తెలిపారు. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు.ప్రస్తుతం సైదాబాద్ కేంద్రంలో 100 మంది విద్యార్థులకు మూడేళ్ల సమగ్ర సివిల్స్ శిక్షణ అందిస్తున్నామని, మరో 100 మందికి ఇతర పోటీ పరీక్షల కోసం ఫౌండేషన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నామని హరికృష్ణ పేర్కొన్నారు. అభ్యర్థులు ప్రైవేట్ స్టడీ హాళ్ల కోసం డబ్బు వృథా చేయకుండా, స్టడీ సర్కిల్ లైబ్రరీ వేళలను కూడా పొడిగించినట్లు తెలిపారు. ఇకపై లైబ్రరీ ఉదయం 7 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అర్షదీప్ సింగ్ సరికొత్త రికార్డ్..

## భువనేశ్వర్‌ను అధిగమించిన యువ పేసర్!

భారత యువ ఎడమచేతి వాటం పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ పేరిట ఉన్న రికార్డును అతను అధిగమించాడు. న్యూజిలాండ్‌తో శనివారం హేగ్లీ ఓవల్ మైదానంలో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ ఘనతను అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అర్షదీప్ సింగ్ 33 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు తీశాడు. దీంతో 2026 క్యాలెండర్ సంవత్సరంలో అతని వికెట్ల సంఖ్య 38కి చేరింది. ఇంతకుముందు ఈ రికార్డు భువనేశ్వర్ కుమార్ పేరిట ఉండేది. భువనేశ్వర్ 2022 సీజన్ లో 37 వికెట్లు తీశాడు. విశేషమేమిటంటే, భువీ 31 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించగా, అర్షదీప్ కేవలం 26 ఇన్నింగ్స్‌లలోనే ఈ మార్కును దాటడం అతని నిలకడకు నిదర్శనం. ఈ మ్యాచ్‌లో తొలుత టిమ్ సీఫర్ట్‌ను ఔట్ చేసి న్యూజిలాండ్‌కు తొలి దెబ్బతీసిన అర్షదీప్, ఆ తర్వాత ప్రమాదకరంగా మారుతున్న గ్లెన్ ఫిలిప్స్ (70) వికెట్‌ను కూడా పడగొట్టి రికార్డును సొంతం చేసుకున్నాడు. ఒక దశలో 41 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన కివీస్‌ను, గ్లెన్ ఫిలిప్స్, బెవాన్ జాకబ్స్ (58) నాలుగో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకున్నారు. దీంతో న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 180 పరుగులు చేయగలిగింది. ఈ ప్రదర్శనతో, ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 వికెట్లు తీసిన ప్రపంచ బౌలర్ల జాబితాలో అర్షదీప్ మూడో స్థానానికి చేరాడు. ఐర్లాండ్‌కు చెందిన జాష్ లిటిల్ (39 వికెట్లు, 2022), శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగ (38 వికెట్లు, 2024) అతని కంటే ముందున్నారు.



# ముంబై ఇండియన్స్ ప్రధాన శిక్షకుడిగా కీరన్ పొలార్డ్!

### మహేల జయవర్ధనే స్థానంలో వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్‌కు బాధ్యతలు

### ఐపీఎల్ 2027 సీజన్‌పై దృష్టి.. జట్టు విజయాలే లక్ష్యంగా కొత్త బాధ్యతలు

**ముంబై, అక్టోబర్ 24:** ఐపీఎల్‌లో ఐదుసార్లు విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్‌ను జట్టు ప్రధాన శిక్షకుడిగా నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన మహేల జయవర్ధనే స్థానంలో పొలార్డ్‌కు అవకాశం కల్పించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఇప్పటికే జట్టు బ్యాటింగ్ శిక్షకుడిగా పనిచేసిన పొలార్డ్ ఇప్పుడు ప్రధాన శిక్షకుడిగా కొత్త బాధ్యతలు చేపట్టనున్నాడు. రాబోయే 2027 ఐపీఎల్ సీజన్‌లో జట్టును విజయపథంలో నడిపించడం ఆయన ముందున్న ప్రధాన లక్ష్యంగా నిలవనుంది. **ముంబై జట్టుతో సుదీర్ఘ అనుబంధం** కీరన్ పొలార్డ్‌కు ముంబై ఇండియన్స్‌తో ఎంతోకాలంగా అనుబంధం ఉంది. ఆటగాడిగా జట్టులో చేరిన ఆయన తన విధ్వంసకర బ్యాటింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కీలక సమయాల్లో భారీ పరుగులు సాధించడంతో పాటు బంతితోనూ జట్టుకు విజయాలను అందించాడు. ముంబై ఇండియన్స్ సాధించిన ఐదు ఐపీఎల్ టైటిళ్లలో ఆయన కీలక పాత్ర పోషించాడు. ఆటగాడిగా క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం జట్టు బ్యాటింగ్ శిక్షకుడిగా సేవలందిస్తూ యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేశాడు. ఇప్పుడు ప్రధాన శిక్షకుడిగా బాధ్యతలు చేపట్టడం ఆయన క్రికెట్



ప్రస్థానంలో మరో కీలక ఘట్టంగా చెప్పవచ్చు. **యువ ఆటగాళ్లకు మార్గదర్శకత్వం** టీ20 క్రికెట్‌లో అపార అనుభవం కలిగిన పొలార్డ్ నాయకత్వంలో ముంబై ఇండియన్స్ కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. యువ ఆటగాళ్ల ప్రతిభను వెలికితీయడం, జట్టులో సమన్వయాన్ని పెంపొందించడం, కీలక సమయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోవడం ప్రధాన శిక్షకుడిగా ఆయనకు సవాలుగా మారనున్నాయి. ఆటగాడిగా మైదానంలో ఎన్నో ఒత్తిడితో కూడిన పరిస్థితులను ఎదుర్కొన్న అనుభవం ఆయనకు అదనపు బలంగా నిలవనుంది. **మరోసారి విజేతగా నిలవడమే లక్ష్యం** ముంబై ఇండియన్స్ జట్టు వచ్చే సీజన్‌లో మరోసారి విజేతగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఆటగాళ్ల ఎంపిక, సాధన, మ్యాచ్‌లలో అనుసరించాల్సిన వ్యూహాలపై కొత్త శిక్షకుడి పాత్ర కీలకం కానుంది. పొలార్డ్ అనుభవం జట్టుకు ఎంతవరకు ఉపయోగపడుతుందో రాబోయే సీజన్‌లో తేలనుంది. అభిమానులు సైతం ఆయన నాయకత్వంలో ముంబై ఇండియన్స్ మళ్లీ విజయాల బాట పట్టాలని ఆశిస్తున్నారు.



# మూడో వికెట్ కోల్పోయిన న్యూజిలాండ్

- ఆరు ఓవర్లలో 43 పరుగులు.. భారత బౌలర్ల ధాటికి కివీస్ తడబాటు
- గాయంతో ఇషాన్ కిషన్‌కు విశ్రాంతి.. జట్టులోకి వైభవ్ సూర్యవంశీ

**క్రైస్ట్‌చర్చ్, అక్టోబర్ 24:** భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న రెండో టీ20 క్రికెట్ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయింది. ఆరు ఓవర్లు ముగిసే సమయానికి న్యూజిలాండ్ మూడు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేసింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో కివీస్ బ్యాటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. న్యూజిలాండ్ బ్యాటర్ టిమ్ సీఫర్ట్ ఏడు పరుగులు చేసి అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం డారిల్ మిచెల్ ఆరు పరుగులు చేసి భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో తిలక్ వర్మకే క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఫిన్ అలెన్ 16 పరుగులు చేసి ప్రిన్స్ యాదవ్ బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. దీంతో న్యూజిలాండ్ జట్టు ఆరంభంలోనే మూడు కీలక వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది. ఆ సమయంలో క్రీజులో ఉన్న బెవన్ జాకబ్స్ నాలుగు పరుగులు, గ్లెన్ ఫిలిప్స్ 12 పరుగులతో బ్యాటింగ్ కొనసాగించారు. మరోవైపు భారత బౌలర్లు ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి పెంచుతూ పరుగులను నియంత్రించే ప్రయత్నం చేశారు. **భారత జట్టులో మార్పు** భారత జట్టులోనూ ఒక మార్పు చోటుచేసుకుంది. గాయం కారణంగా ఇషాన్ కిషన్‌కు విశ్రాంతి ఇవ్వడంతో యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి జట్టులో అవకాశం కల్పించారు. ఇప్పటికే తొలి మ్యాచ్‌లో విజయం సాధించిన భారత్ ఈ పోటీలోనూ గెలిచి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆధిక్యాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఉత్కంఠ పోరులో భారత్‌దే పైచేయి

### న్యూజిలాండ్‌పై మరో విజయం.. సిరీస్‌లో 20 ఆధిక్యం

### తిలక్ వర్మ, నితీశ్ రెడ్డి అద్భుత పోరాటం.. నాలుగు వికెట్ల తేడాతో టీమిండియా గెలుపు

**క్రైస్ట్‌చర్చ్, అక్టోబర్ 24:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ క్రికెట్ సిరీస్‌లో భారత జట్టు వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. శనివారం జరిగిన రెండో టీ20లో టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. లక్ష్య ఛేదనలో ఒక దశలో తడబడిన భారత జట్టును తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి అద్భుత బ్యాటింగ్‌తో విజయతీరాలకు చేర్చారు. ఏడో వికెట్‌కు వీరిద్దరూ అజేయంగా కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 20 ఆధిక్యంలో నిలిచింది. **భారీ స్కోరు సాధించిన న్యూజిలాండ్** తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 180 పరుగులు సాధించింది. ఆ జట్టు బ్యాటర్లలో గ్లెన్ ఫిలిప్స్ 70 పరుగులతో, బెవన్ జాకబ్స్ 58 పరుగులతో రాణించారు. వీరిద్దరూ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ జట్టు స్కోరును పటిష్ఠ స్థితికి చేర్చారు. భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టినప్పటికీ, న్యూజిలాండ్ పోటీనిచ్చే స్కోరును నమోదు చేసింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ రెండు వికెట్లు సాధించాడు. **ఛేదనలో భారత్‌కు ఎదురుదెబ్బలు** 181 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే



ఒడిదుడుకులు ఎదురయ్యాయి. న్యూజిలాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత బ్యాటర్లు స్వేచ్ఛగా పరుగులు సాధించలేకపోయారు. కీలక వికెట్లు వరుసగా కోల్పోవడంతో మ్యాచ్‌పై ఉత్కంఠ నెలకొంది. ఒక దశలో భారత్ ఐదు వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది. లక్ష్యానికి చేరువ కావాలంటే వేగంగా పరుగులు సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. **తిలక్ వర్మ, నితీశ్ రెడ్డి కీలక భాగస్వామ్యం** కష్టాల్లో ఉన్న భారత జట్టును తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి ఆదుకున్నారు. పరిస్థితులకు అనుగుణంగా బ్యాటింగ్ చేసిన తిలక్ వర్మ అజేయంగా 51 పరుగులు సాధించగా, నితీశ్ కుమార్ రెడ్డి అజేయంగా 26 పరుగులతో రాణించాడు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు అజేయంగా 69 పరుగులు జోడించి జట్టుకు విజయాన్ని అందించారు. చివరి ఓవర్లలో దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచారు. నితీశ్ రెడ్డి విజయానికి అవసరమైన పరుగులు సాధించడంతో భారత శిబిరంలో ఆనందం నెలకొంది.

**సిరీస్‌పై భారత్ పట్టు** ఈ విజయంతో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 20 ఆధిక్యాన్ని సంపాదించింది. తొలి మ్యాచ్‌లోనూ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించిన టీమిండియా, రెండో మ్యాచ్‌లోనూ అదే తరహాలో గెలిచి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. కీలక సమయంలో వికెట్లు పడిపోయినా ఒత్తిడిని అధిగమించి గెలుపు సాధించడం భారత జట్టు పోరాట పటిమకు నిదర్శనంగా నిలిచింది. మిగిలిన మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరు కొనసాగించి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.

# తిలక్ వర్మ ప్రపంచ రికార్డు..

## టీ20ల్లో ఒకే ఏడాది అత్యధిక క్యాచ్‌లు!

భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అరుదైన రికార్డు సృష్టించాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఏడాదిలో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ఫీల్డర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌తో శనివారం హాగ్లీ ఓవల్‌లో జరిగిన రెండో టీ20లో రెండు క్యాచ్‌లు పట్టడంతో ఈ ఘనత సాధించాడు. దీంతో ఇండోనేషియా ఆటగాడు డానిల్సన్ హావోయే పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు.

2026లో ఇప్పటివరకు తిలక్ వర్మ 30 ఇన్నింగ్స్‌ల్లో 26 క్యాచ్‌లు అందుకున్నాడు. 2025లో డానిల్సన్ హావోయే 25 క్యాచ్‌లు పట్టగా.. తిలక్ ఆ సంఖ్యను దాటేశాడు. రెండో టీ20కి ముందు ఈ రికార్డు సాధించాలంటే తిలక్ మరో రెండు క్యాచ్‌లు పట్టాల్సి ఉంది. న్యూజిలాండ్ ఓపెనర్ టిమ్ సీఫెర్ట్, డారిల్ మిచెల్‌ను పెవిలియన్‌కు పంపడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో సీఫెర్ట్ భారీ షాట్‌కు ప్రయత్నించి బంతిని సరిగ్గా కనెక్ట్ చేయలేకపోయాడు. కవర్స్ ప్రాంతంలో ఉన్న తిలక్ సులభంగా క్యాచ్ అందుకున్నాడు. ఆ తర్వాత భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో మిచెల్ బ్యాట్‌కు తగిలిన బంతి పైకి లేవగా.. వెనక్కి కదులుతూ తిలక్ అద్భుతంగా క్యాచ్ పట్టాడు. భారత జట్టులోకి తిరిగి వచ్చిన భువనేశ్వర్‌కు ఇది తొలి వికెట్‌గా నిలిచింది. ఈ జాబితాలో యూఏఈ ఆటగాడు మహమ్మద్ వసీమ్ 2024లో 24 క్యాచ్‌లతో మూడో స్థానంలో ఉన్నాడు. మలేసియాకు చెందిన షార్విన్ మునియాండి 2025లో 21 క్యాచ్‌లు అందుకున్నాడు. ఉగాండా ఆటగాడు బ్రియాన్ మసాబా (2023), బంగ్లాదేశ్ ఆటగాడు తంజిద్ హసన్ (2025) చెరో 20 క్యాచ్‌లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఒక ఇన్నింగ్స్‌కు తిలక్ వర్మ సగటున 0.866 క్యాచ్‌లను [redacted]కున్నాడు. ఈ ఏడాది [redacted] ఇన్నిం[redacted] సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.



# ‘ఫ్రీ కశ్మీర్’ నినాదాల కలకలం..

## జామియా మిలియా యూనివర్సిటీలో ఉద్రిక్తత

ఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన, ‘ఫ్రీ కశ్మీర్’ నినాదాల వివాదం నేపథ్యంలో యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు అన్ని కోర్సుల తరగతులను ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ఆదేశించింది. క్యాంపస్‌లో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు అక్టోబర్ 24న విడుదల చేసిన నోటీసులో పేర్కొంది.



విద్యార్థుల సంఘాన్ని పునరుద్ధరించాలని, 202627 విద్యా సంవత్సరానికి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 12 నుంచి కొందరు విద్యార్థులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. ఈ ఆందోళన కొనసాగుతున్న సమయంలో యూనివర్సిటీ గోడలపై ‘ఫ్రీ కశ్మీర్’, ‘ఫ్రీ షర్జీల్ ఇమామ్’ వంటి నినాదాలు కనిపించడం వివాదానికి దారితీసింది. ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, వీసీకి వ్యతిరేకంగా కూడా రాతలు కనిపించాయి. యూనివర్సిటీ యాజమాన్యం ఈ నినాదాలను తీవ్రంగా ఖండించింది. వాటిని ఎవరు రాశారో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఓ అధికారి తెలిపారు. నినాదాలను తొలగించడంతో పాటు, కొన్ని చోట్ల సీసీటీవీ కెమెరాల వైర్లు దెబ్బతిన్నట్లు కూడా అధికారులు గుర్తించినట్లు సమాచారం. క్యాంపస్ బయట పోలీసులు మోహరించగా, లోపల భద్రతను కట్టుదిట్టం చేశారు. అయితే, నిరసనలో పాల్గొంటున్న విద్యార్థులు ఈ నినాదాలతో తమకు సంబంధం లేదని చెబుతున్నారు. విద్యార్థుల సంఘం పునరుద్ధరణ, ఎన్నికల తేదీల ప్రకటనే తమ ప్రధాన డిమాండ్లని స్పష్టం చేస్తున్నారు. 2006లో విద్యార్థుల సంఘం రద్దయినప్పటి నుంచి ఎన్నికలు జరగలేదు. యూనివర్సిటీ తాజాగా సంఘం రాజ్యాంగాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ, డిసెంబర్ 20లోగా ముసాయిదా సమర్పించాలన్న నిర్ణయం ఎన్నికలను మరింత [redacted]

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# 'సీడెడ్', 'నైజాం' వద్దు.. 'రాయలసీమ', 'తెలంగాణ' అనండి

## : దర్శకుడు రాహుల్ సాంకృత్యన్



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన 'రణబాలి' చిత్రంపై కొంతమంది ఉద్దేశపూర్వకంగా నెగెటివ్ ప్రచారం చేశారని ఆ చిత్ర దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ ఆరోపించారు. అనంతపురంలో నిర్వహించిన 'రణబాలి రణభేరి' విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కొందరు రివ్యూయర్లు సినిమాను నెగెటివ్‌గా చూపించే ప్రయత్నం చేసినప్పటికీ... మంచి సినిమాను ఎవరూ ఆపలేరని తెలుగు ప్రేక్షకులు మరోసారి నిరూపించారని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ తన అనంతపురం అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "నేను ఇక్కడే పుట్టాను, ఇక్కడే పెరిగాను. ఇక్కడి థియేటర్లలోనే 'ఇంద్ర', 'నరసింహ నాయుడు' వంటి చిత్రాలు చూశాను. ఇప్పుడు అవే థియేటర్లలో నా సినిమా హౌస్‌ఫుల్ బోర్డులతో నడుస్తుండటం చాలా గర్వంగా ఉంది" అని ఆయన భావోద్వేగంగా చెప్పారు. మంచి సినిమా ఇస్తే రాయలసీమ ప్రజలు ఎప్పుడూ ముందుండి ఆదరిస్తారని కొనియాడారు. అలాగే, చిత్ర పరిశ్రమ వర్గాలు, మీడియాకు ఆయన ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. "మనం ఇప్పటికీ ట్రేడ్‌లో 'సీడెడ్', 'నైజాం' అని పిలుస్తున్నాం. దయచేసి ఆ పదాలు వాడకండి. అవి బానిసత్వాన్ని, బూర్జువా వ్యవస్థను గుర్తుచేస్తాయి. వాటికి బదులుగా 'రాయలసీమ', 'తెలంగాణ' అనే అందమైన తెలుగు పదాలనే వాడుదాం" అని రాహుల్ సాంకృత్యన్ కోరారు. పీరియాడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# అతడితో మాట్లాడడం ఆపేశాక బరువు పెరిగాను

## : జాన్వీ కపూర్ సరదా వ్యాఖ్యలు



బాలీవుడ్ ప్రముఖ టాక్ షో 'కాఫీ విత్ కరణ్' కొత్త సీజన్ ఆసక్తికరంగా సాగుతోంది. సల్మాన్ ఖాన్, విజయ్ దేవరకొండ, రష్మిక మందన తర్వాత ఇప్పుడు మూడో ఎపిసోడ్‌కు బాలీవుడ్ నటులు వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ ముఖ్య అతిథులుగా రాబోతున్నారు. శనివారం విడుదలైన ఈ ఎపిసోడ్ టీజర్, షోపై అంచనాలను పెంచుతోంది. ఇందులో వరుణ్, జాన్వీ ఇద్దరూ హోస్ట్ కరణ్ జోహార్‌పై చేసిన ఫన్నీ కామెంట్స్ హైలైట్‌గా నిలిచాయి.
టీజర్ ప్రకారం, ఒకానొక సమయంలో కరణ్ జోహార్ తమ ఇద్దరితో మాట్లాడటం పూర్తిగా ఆపేశారని వరుణ్, జాన్వీ వెల్లడించారు. "మీ ఇద్దరి వల్ల నేను చాలా హర్ట్ అయ్యాను," అని కరణ్ చెప్పగా, జాన్వీ కపూర్ కలుగజేసుకొని, "మీరు మాతో మాట్లాడటం ఆపేశాక నేను బరువు కూడా పెరిగాను" అని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి వరుణ్ ధావన్ స్పందిస్తూ, "కరణ్, మీరు చాలా డ్రామాటిక్‌గా ప్రవర్తించారు. అప్పుడు మీరు 'కభీ ఖుషీ కభీ గమ్'లోని బచ్చన్‌లా మారిపోయి 'నేను పెద్దవాడిని, అది నా హక్కు' అన్నట్టు వ్యవహరించారు" అంటూ కరణ్‌ను ఆటపట్టించారు.
అయితే కరణ్ వారిపై ఎందుకు అలకబూనాడనే పూర్తి కారణం తెలియకపోయినా, ప్రస్తుతం వారి మధ్య అంతా సవ్యంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ ఎపిసోడ్‌లో మరో స్పెషల్ అట్రాక్షన్‌గా రాపిడ్ ఫైర్ రౌండ్‌లో నటుడు అర్జున్ కపూర్ కూడా జాయిన్ అయ్యారు. కెరీర్, పెళ్లికి సంబంధించిన సలహాలు ఎవరి నుంచి తీసుకుంటావని కరణ్ అడగ్గా, వరుణ్ వెంటనే అర్జున్ కపూర్ పేరు చెప్పాడు.



# సరైన అవకాశం కోసం ఎదురుచూడొద్దు

## : నటి తమన్నా

సరైన అవకాశం కోసం ఎదురుచూడటం అనేది అతిపెద్ద అబద్ధమని ప్రముఖ నటి తమన్నా అన్నారు. విజయం సాధించాలంటే వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలే కానీ... పరిపూర్ణమైన అవకాశం వస్తుందని ఎదురుచూస్తూ కూర్చోకూడదని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రయాణం గురించి తమన్నా ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.
తాను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు గొప్ప నటిని కానీ, అద్భుతమైన డ్యాన్సర్‌ను కానీ కాదని తమన్నా గుర్తుచేసుకున్నారు. పరిశ్రమలోకి వచ్చాక అనుభవం ద్వారానే ప్రతి విషయాన్ని నేర్చుకున్నానని తెలిపారు. ఏదైనా కొత్త విషయం నేర్చుకోవడానికి, దాన్ని ఆచరణలో పెట్టడమే ఉత్తమ మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు.
జీవితంలో మనం చేసే ప్రతి పని ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్పుతుందని, అది మన కెరీర్‌ను తదుపరి స్థాయికి తీసుకెళ్లడంలో సహాయపడుతుందని వివరించారు. ఖాళీగా కూర్చొని మంచి అవకాశం కోసం ఎదురుచూసే బదులు, దొరికిన అవకాశాలను ఉపయోగించుకోవాలని, అదే నిజమైన విజయ రహస్యమని తమన్నా పేర్కొన్నారు. ప్రస్తుతం తమన్నా సినిమాలు, ఓటీటీ వెబ్ సిరీస్‌లతో కెరీర్‌లో చురుగ్గా కొనసాగుతున్నారు.
ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా

# కొత్త ప్రాజెక్ట్‌పై 'కాంతార' బ్యూటీ రుక్మిణి ఎమోషనల్ పోస్ట్!



కన్నడ యువ నటి రుక్మిణి వసంత్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ముఖ్యంగా 'కాంతార: చాప్టర్ 1'లో అవకాశం దక్కించుకున్న తర్వాత దక్షిణాది సినీ పరిశ్రమలో, ప్రత్యేకించి టాలీవుడ్‌లో ఆమెకు విపరీతమైన ఆదరణ పెరిగింది. ఈ క్రమంలోనే ఆమె తాజాగా ఒక కొత్త తెలుగు చిత్రానికి సంతకం చేసింది. 'ఒకే ఒక జీవితం' చిత్రంతో ఆకట్టుకున్న శ్రీ కార్తీక్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ, చిత్రబృందం ఒక చిన్న గ్లింప్స్‌ను కూడా విడుదల చేసింది. ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి రుక్మిణి వసంత్ సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగపూరితమైన పోస్ట్‌ను పంచుకుంది. "తొలిసారి కథ విన్నప్పటి నుంచే ఈ సినిమాపై మా బృందంలో ఎంతో ఉత్సాహం నెలకొంది. సెట్‌లోకి అడుగుపెట్టే ప్రతి క్షణం ఎంతో ఉత్కంఠగా అనిపించింది. ఈ సానుకూల వాతావరణం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోంది. మొదటి రోజు నుంచే మాలో ఈ ఉత్సాహాన్ని నింపిన చిత్రబృందానికి కృతజ్ఞతలు. ఇలాంటి మరిన్ని అద్భుతమైన అనుభవాలు ఎదురుకావాలని ఆశిస్తున్నాను" అని ఆమె పేర్కొంది. ఈ సందర్భంగా షూటింగ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను కూడా ఆమె షేర్ చేసింది. ఈ చిత్రంలో రుక్మిణి 'తార' అనే కీలక పాత్రలో కనిపించనుంది. మ్యాడ్ బాయ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, సిరుణి సినీ కార్పొరేషన్ బ్యానర్లపై మిసాయ్ కృష్ణ, దేవ్ రామ్‌నాథ్, శ్రీ కార్తీక్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం.

# వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'.. ట్రైలర్ వచ్చేసింది!




విక్టరీ వెంకటేశ్ అభిమానులకు, సినీ ప్రియులకు చిత్రబృందం తీపి కబురు అందించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఆదర్శ కుటుంబం' చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది. 'ఏకే-47' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇవాళ హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో ట్రైలర్ ను ఆవిష్కరించారు.ట్రైలర్ విడుదలను ప్రకటిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ ఒక సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఇందులో వెంకటేశ్ ఎరుపు రంగు చొక్కా, స్టైలిష్ కళ్లద్దాలతో చిరునవ్వు చిందిస్తూ ఎంతో ఆహ్లాదకరంగా కనిపిస్తున్నారు. ఆయనతో పాటు ఇతర ప్రధాన తారాగణం కూడా ఈ పోస్టర్‌లో మెరిశారు. 'ట్రైలర్ అవుట్ నౌ' అనే క్యాప్షన్‌తో కూడిన ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.
ఈ చిత్రం ఫ్యామిలీ ఎమోషన్స్, వినోదం, యాక్షన్ అంశాల కలయికగా రూపొందిందని చిత్ర బృందం పేర్కొంది. త్రివిక్రమ్ శైలి సంభాషణలు, వెంకటేశ్ మార్క్ కామెడీ టైమింగ్, కుటుంబ సెంటిమెంట్‌తో పాటు ఆకట్టుకునే యాక్షన్ సన్నివేశాలు ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. వైవిధ్యభరితమైన కథాంశంతో వస్తున్న ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను రంజింపజేస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.
ప్రస్తుతం ఈ ట్రైలర్ యూట్యూబ్‌లో రికార్డు స్థాయి వ్యూస్‌తో దూసుకుపోతోంది. వైవిధ్యమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే వెంకటేశ్, తనదైన శైలిలో వెండితెరపై మ్యాజిక్ చేసే త్రివిక్రమ్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

# 60 అడుగుల నయనతార కటౌట్.. రెజీనా ఆసక్తికర ట్వీట్

లేడీ సూపర్ స్టార్ నయనతారపై ప్రముఖ నటి రెజీనా కసాండ్రా ప్రశంసల వర్షం కురిపించారు. సాధారణంగా అగ్ర హీరోలకు మాత్రమే పరిమితమయ్యే భారీ కటౌట్లను నయనతార కోసం ఏర్పాటు చేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఒక నటికి దక్కిన ఈ అరుదైన గౌరవం నిజంగా చారిత్రాత్మకమని ఆమె అభివర్ణించారు. వివరాల్లోకి వెళితే, తమిళనాడులో 'మూకుత్తి అమ్మన్ 2' చిత్రం ప్రచారంలో భాగంగా నయనతారకు 60 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. ఎరుపు, బంగారు వర్ణ వస్త్రాలతో అమ్మవారి అలంకారంలో, చేతిలో త్రిశూలం ధరించిన నయనతార కటౌట్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ కటౌట్ ఫొటోను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్న రెజీనా, నయనతారను ప్రత్యేకంగా అభినందించారు. "ఒక నటి కోసం ఇంత భారీ కటౌట్ ఏర్పాటు చేయడం బహుశా ఇదే తొలిసారి. నయనతార సంకల్ప బలానికి, విజయం పట్ల ఆమెకున్న అంకితభావానికి ఇది నిదర్శనం" అని రెజీనా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె నయనతారను ట్యాగ్ చేస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు.
దక్షిణాది చిత్ర పరిశ్రమలో భారీ కటౌట్లు స్టార్‌డమ్‌కు నిలువుటద్దాలుగా నిలుస్తాయి. ఇప్పటివరకు కేవలం అగ్ర హీరోలకు మాత్రమే ఈ స్థాయిలో కటౌట్లు ఏర్పాటు చేసే సంప్రదాయం కొనసాగుతోంది. ఆ సంప్రదాయాన్ని అధిగమిస్తూ, ఒక నటి కోసం 60 అడుగుల కటౌట్ ఏర్పాటు చేయడం సినీ చరిత్రలో ఒక మైలురాయిగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613